Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 193 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక | UV9


Contact : 94401 40418, 63038 17489



## సభా వ్యవహారాలు పిల్లలు చూస్తున్నారు

వారికి మనం ఏం సందేశం ఇవ్వాలో చూడండి: స్పీకర్

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు కొనసాగాయి. గురువారం ఉదయం శాసనసభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. పలు నియోజకవర్గాల్లో సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం, నిర్ణీత గడువుకు 10 నిముషాల ముందే ప్రశ్నోత్తరాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. బుధవారం సభలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరును ప్రస్తావించారు. రాజకీయాలు, చట్ట సభలు, ప్రజాప్రతినిధుల గురించి తెలుసుకుంటారని విద్యార్థులను సభకు పిలిచామన్నారు. ఇలాంటి సమయంలో గవర్నర్ ప్రసంగిస్తుండగా కొందరు సభ్యులు అనుచితంగా వ్యవహరించారని.. కాపీలను చించి విసిరారని తెలిపారు. ఇలాంటివి జరగడం బాధ కలిగించిందంటూ స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'సభా వ్యవహారాలు చూసే పిల్లలకు మనం ఎలాంటి సందేశం ఇస్తున్నాం. ఇవాళ చాలామంది పిల్లలు సభా వ్యవహారాలు చూసేందుకు వచ్చారు. చట్టసభలు, రాజకీయాలు అంటే పిల్లలకు సానుకూలత ఏర్పడాలని వారిని ఆహ్వానించాం. సభ చూసేందుకు వచ్చిన పిల్లలు ఇక్కడి వ్యవహారాలు చూస్తే ఏమనుకుంటారో ఆలోచించాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.



## భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

పెట్టుబడుల రాకుండా వైకాపా కుట్రలు

రియల్ ఎస్టేట్ సంస్థలకు భూ కేటాయింపులు అబద్ధం

క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే

99 పైసల చొప్పున కేటాయింపు

విపక్ష సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

2లో..

## తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం



2లో..

ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదన్న బొత్స

ఫీజు రియంబర్స్‌మెంటులో ఎంత ఇచ్చారని నిలదీత

బొత్సస వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి



# గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

## ఉభయ సభలు నేటికి వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి వాయిదా పడ్డాయి. శాసనసభ వాయిదా పడిన కొద్దిసేపటికే శాసనమండలి సైతం శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం ఉదయం రెండు సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇరు సభల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఇక శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి పార్థసారథి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఒకానొక దశలో ఈ ఇరువురు ఒకరిపై ఒకరు ఛాలెంజ్ చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. సమావేశాల ప్రారంభం వేళ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఈ సమావేశానికి వైసీపీ ఎమ్మెల్యేలు మొత్తం 11మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో పెద్దఎత్తున వారు నినాదాలు, నిరసనలు తెలిపారు. సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వైసీపీ సభ్యులంతా వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం చర్చ జరిగింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు బుధవారం నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అనుసరించి తీరు పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

వైసీపీ వాళ్లకి 11 అసెంబ్లీ సీట్లు వచ్చాయని.. అసెంబ్లీకి 11వ తేదీన వచ్చారని.. కేవలం 11 నిమిషాలసేపు సభలో వారు ఉన్నారంటూ స్పీకర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## లాటరీ టిక్కెట్ల కేసులో రిమాండ్

రాజమండ్రి జైలుకు అంబటి తరలింపు



గుంటూరు: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు కోర్టు మరోసారి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ మేరకు గుంటూరు స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి పండగ వేళ.. సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో బలవంతంగా టికెట్లు కొనుగోలు చేసేలా వ్యవహరించిన కేసులో అంబటి రాంబాబుకు న్యాయమూర్తి ఈ రిమాండ్ విధించారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు అంబటి రాంబాబును భారీ బందోబస్తు నడుమ తరలించారు. సంక్రాంతి పండగ వేళ సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో టికెట్లు విక్రయించారు. వీటిని ప్రజలకు వైసీపీ నేత అంబటి రాంబాబు బలవంతంగా విక్రయించేలా చర్యలు చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయనపై జనసేన పార్టీకి చెందిన నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అంబటిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అంబటిపై పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ మేరకు అంబటిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. తాజాగా లక్కీ డ్రా కేసులో ఈ రోజు గుంటూరు కోర్టులో అంబటిని సత్తెనపల్లి పోలీసులు హాజరుపరిచారు. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ.. స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

## గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా




ఇప్పుడు అదే సంస్థ రూ. 658కి సరఫరా!!

ధరల వ్యత్యాసం, నాణ్యతపై సిఎం సమాధానం చెప్పాలి

సీఎం చంద్రబాబును ప్రశ్నించిన వైసీపీ నేత భూమన

అమరావతి: తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి ధర, నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. గతంలో 2014-19 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ తయారీ యూనిట్ అయిన ఇందాపూర్ ఫుడ్స్ అండ్ డెయిరీ ప్రొడక్ట్స్.. టీటీడీకి కేజీ నెయ్యిని రూ. 278 నుంచి రూ. 306 ధరలకే సరఫరా చేసిందని భూమన గుర్తుచేశారు. రూ. 300 లోపు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందని ఇప్పుడు ప్రశ్నిస్తున్న చంద్రబాబు, ఆనాడు సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశ్చర్యకరంగా, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే యూనిట్ సరఫరాదారుగా వచ్చి, ఇప్పుడు కేజీ నెయ్యిని ఏకంగా రూ. 658కి సరఫరా చేస్తోందని భూమన ఆరోపించారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత హెరిటేజ్ తయారీ యూనిట్, కర్ణాటకకు చెందిన మరో సంస్థతో కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. గతంలో రూ. 278కి సరఫరా చేసినప్పుడు నాణ్యమైనదిగా భావించి, ఇప్పుడు ధరను రూ. 658కి ఎలా పెంచారని.. దీని వెనుక ఏదైనా వ్యాపార ఒప్పందం ఉందా అని సీఎం సమాధానం చెప్పాలని భూమన నిలదీశారు. గతంలో చంద్రబాబు హయాంలో ఈ రెండు యూనిట్లు 40 లక్షల కేజీలకు పైగా నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఛార్జిషీట్‌లో ఉందని, దీనిపై ఆయన వివరణ ఇవ్వాలని భూమన డిమాండ్ చేశారు.

## చంద్రబాబు, లోకేశ్‌ను కలిసిన బండ్ల గణేశ్



అమరావతి: సినీ నిర్మాత బండ్ల గణేశ్ గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తాను మొక్కుకున్న మొక్కును ఇటీవల తిరుమలకు పాదయాత్రగా వెళ్లి చెల్లించుకున్న నేపథ్యంలో, ఈ భేటీ జరిగింది. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును కలిసిన బండ్ల గణేశ్, ఆయనకు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపినప్పుడు బండ్ల గణేశ్ ఒక సంకల్పం తీసుకున్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలై, తిరిగి ముఖ్యమంత్రి అయితే తిరుమలకు నడిచి వస్తానని మొక్కుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి, చంద్రబాబు నాలుగోసారి సీఎం కావడంతో తన మొక్కు తీర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో 'సంకల్ప యాత్ర' పేరుతో జనవరి 19న షాద్‌నగర్‌లోని తన ఇంటి నుంచి పాదయాత్ర ప్రారంభించారు. మొత్తం 23 రోజుల పాటు 535 కిలోమీటర్లు నడిచి, ఫిబ్రవరి 10న తిరుమల చేరుకున్నారు. రెండు రోజుల క్రితం శ్రీవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నేడు సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ ను ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. పాదయాత్ర సాగిన తీరును, దారిపొడవునా పార్టీ కార్యకర్తలు తనకు అండగా నిలిచి ప్రోత్సహించారని బండ్ల గణేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ గురువారం రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా, ఇటీవల తాను పూర్తి చేసిన 'సంకల్ప పాదయాత్ర' గురించి మంత్రికి బండ్ల గణేశ్ వివరంగా తెలిపారు. షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు 535 కిలోమీటర్ల పాటు 23 రోజుల పాటు సాగిన తన పాదయాత్ర అనుభవాలను, దాని వెనుక ఉన్న ఉద్దేశాన్ని లోకేశ్‌తో పంచుకున్నారు. అనంతరం, శ్రీవారి దర్శనం తర్వాత స్వీకరించిన తీర్థ ప్రసాదాన్ని లోకేశ్‌కు అందజేశారు. ఇరువురు నేతలు పలు అంశాలపై హృద్యంగా మాట్లాడుకున్నట్టు తెలిసింది. అంతకుముందు బండ్ల గణేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కలిశారు.

ఏపీ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని తాను మొక్కుకున్న మొక్కును తీర్చుకోవడానికే ఈ పాదయాత్ర చేపట్టానని బండ్ల గణేశ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఆయన్ను ఆత్మీయంగా పలకరించి, పాదయాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

# తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం



అమరావతి: తల్లికి వందనంపై శాసన మండలిలో మాటల యుద్ధం నడిచింది. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంత్రి పార్థసారథి – వైకాపా నేత బొత్స సత్యనారాయణ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదని బొత్స అన్నారు. 15 శాతం మందికి తల్లికివందనం కింద కేవలం రూ. 7-8 వేలే చెల్లించారని చెప్పారు. ఏ నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని బొత్స పేర్కొన్నారు. సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెబుతానని చెప్పారు. మండలిలో గవర్నర్ ప్రసంగంపై టీడీపీ.. ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. తీర్మానంపై చర్చలో వైఎస్సార్‌సీపీ సభ్యులు సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మంత్రి పార్థసారథి ఎదురుదాడికి దిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు మొత్తం ఇచ్చారా? అంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. 80 శాతం మందికి పైగా విద్యార్థులకు ఏడు నుంచి ఎనిమిది వేల రూపాయల మాత్రమే ఇచ్చారని.. రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నామని తెలిపారు. 'నేను మాట్లాడిన మాటలు తప్పైతే రికార్డుల నుంచి తొలగించండి. నేను చెప్పింది వాస్తవమోకాదో మీ అధికారులతో విచారణ చేయించండి. తప్పు నాదైతే సభకు క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధం' అంటూ బొత్స సవాల్ విసిరారు. తానూ 15 ఏళ్లు మంత్రిగా పనిచేశానని.. మీరు మాకు సభా సాంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం లేదని బొత్స పేర్కొన్నారు. విపక్ష నేత బొత్స చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాము సిద్ధమని మంత్రి పార్థసారథి వెల్లడించారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' ఇవ్వలేదని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రూ. 20 వేలు ఇవ్వలేదని వైకాపా సభ్యులు చెప్పడం సరికాదన్నారు. మైక్ ఉంది కదా అని ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి సూచించారు. చర్చ అనంతరం శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది.

సభ అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాల్లో రెండు అంశాల పై చర్చ నడిచిందన్నారు. భూములు 99 పైసలుకే ఇవ్వడం పై ప్రశ్నించామని.. కానీ ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదని తెలిపారు. వైఎస్సార్ హయాంలోనే విశాఖలో ఐటీని అభివృద్ధి చేశాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 99 పైసలుకే భూములిస్తానంటోంది.. ఎందుకు కంపెనీలతో లాలూచీ పడి భూములివ్వాలంటూ బొత్స ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే అదానీ డేటా సెంటర్ వచ్చింది. సీఎం కుటుంబ సభ్యులు 5 వేల కోట్ల భూములు కబ్జా చేశారు. 5 వేల కోట్లు కాదు వెయ్యి కోట్ల భూములే తమ వద్ద ఉన్నాయని గీతం సంస్థ చెబుతోంది. వేల కోట్ల భూములు కబ్జా చేయడమేంటి?. పెన్షన్లపై ప్రశ్నిస్తే ప్రభుత్వం వద్ద నుంచి సమాధానం లేదు. గవర్నర్ ప్రసంగంపై అధికారపార్టీ సభ్యులు డబ్బాలు కొట్టారు. ప్రతీ ఒక్కరికీ 15 వేలు తల్లికం వందనం ఇస్తామన్నారు. తల్లికి వందనం అందరికీ ఇచ్చారా అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.తల్లికివందనం డబ్బులో పూర్తిగా తల్లుల ఖాతాల్లో జమ కాలేదు. చాలామంది ఖాతాల్లో ఏడెనిమిది వేలే జమ అయ్యాయి. మేం చెప్పిన విషయాలు అవాస్తవమని నిరూపిస్తే మా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని చెప్పా. మేం వేసిన ప్రశ్నకు అడ్డగోలుగా మంత్రి సమాధానం చెబుతున్నారు. 15 ఏళ్లు నేను కూడా మంత్రిగా చేశా. మేం బాధ్యతారాహిత్యంగా వివరాలు లేకుండా ఏ విషయాన్ని ప్రశ్నించం. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి.

మీకు చేతనైతే మీ అధికారులతో ఎంక్వైరీ చేయించండి. మేం చెప్పింది అసత్యమని నిరూపించండి. ఈ సమావేశాలు ముగిసేలోపు తల్లికి వందనం బకాయిలను పూర్తిగా చెల్లించాలి. ప్రతిపక్షం చెప్పిన విషయాలను కనీసం పరిగణలోకి తీసుకోవడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చాలా బాధ కలిగిస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కొత్తదా ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదు. గత వైఎస్సార్‌సీపీలో ఏడాదికి రెండు సార్లు కొత్త పెన్షన్లు ఇచ్చాం. కానీ ఈ ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం




హైదరాబాద్: భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబ్కేదర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ్ర÷ర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

అమరావతి:రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని వైకాపా కుట్రలు చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. కంపెనీల పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములను కట్టబెట్టారంటూ వైకాపా సభ్యులు చేసిన ఆరోపణలను మంత్రి లోకేశ్ తిప్పికొట్టారు. క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున భూములు కేటాయించామని.. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే సహించబోమని లోకేశ్ చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే 18 నెలల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు రానుందని.. దీనికి భూములు కేటాయించామని మంత్రి లోకేశ్ అన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు ఇవ్వడం తప్పా? అని నిలదీశారు. వైకాపా పాలనలో విశాఖకు కనీసం ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మండలిలో భూ కేటాయింపులపై వాడివేడి చర్చ నడుస్తోంది. కంపెనీలకు 99 పైసలకు ఎకరం భూములిచ్చారనే అంశంపై వాగ్వాదం నడిచింది. భూములిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని గతంలోనే ఛాలెంజ్ చేశానని, వాళ్లు ఆధారాలు తీసుకురాలేకపోయారని మంత్రి లోకేష్ అన్నారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఎలా ఇస్తారు? అని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రహేజా రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని మంత్రి అచ్చెన్నాయుడు

బదులిచ్చారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విశాఖను ఐటీ క్యాపిటల్‌గా చేయాలని ప్లాన్ ప్రకారం ముందుకు వెళు తున్నాం. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. ఐటీ రంగంలో ఐదు కంపెనీలలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. దేశంలో నే 23.5శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి' అని అన్నారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైజాగ్‌లో 2006లోనే ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేశాం. 2019 వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అదానీ డేటా సెంటర్ వచ్చింది. వైజాగ్‌లో చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఐదు వేల కోట్ల భూములు ఇస్తున్నారు. గీతంకి భూములు కేటాయింపుపై వాక్ ఔట్ చేస్తున్నాం' అని అన్నారు. భూ కేటాయింపుల ప్రశ్నకు ప్రభుత్వ సమాధానానికి నిరసనగా



ఆ ప్రశ్న నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. శాసనమండలిలో 99 పైసలుకు పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రభుత్వానికి ప్రశ్న వేయగా.. ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. 'గత 20 నెలల్లో ఏయే కంపెనీలకు 99 పైసలకే భూములు ఇచ్చారు. ఎవరికి ఎన్ని ఎకరాలు ఎంత ధరకు ఇచ్చారో చెప్పలేదు. గతేడాది ప్రారంభమైన కంపెనీలకు కూడా 99 పైసలుకే భూములిచ్చారు. విజయవాడలో రూ.156 కోట్ల పెట్టుబడులకు రూ.600 కోట్ల విలువైన భూములిచ్చారు. అమరావతికి టెండర్లు పిలిచారు. లూలు సంస్థకు ఎందుకు టెండర్లు పిలవలేదు. రూ.3 వేల కోట్ల విలులైన భూమిని రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలుకే లీజుకు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ సంస్థలు స్థలాలు కొనుక్కోలేవా. 5 వేల కోట్ల విలువైన భూములను విశాఖలోని ఓ విద్యాసంస్థ తమ ఆధీనంలో ఉంచుకుంది. ఆ సంస్థ కేవలం తాము వెయ్యి కోట్ల విలువైన భూమినే ఆక్రమించామని చెప్తోంది. వెయ్యి కోట్ల విలువైతే భూములను ఆక్రమించొచ్చా?' అని ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'ఎంవోయూలన్నీ క్లారిటీగా ఉన్నాయి. 99 పైసలుకి 5 కంపెనీలకు మాత్రమే భూములు కేటాయించాం. కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఏఎన్ఎస్సార్ గ్లోబల్, రహేజా, మదర్స్ అండ్ ఇంటర్నేషనల్ కు 99 పైసలుకే భూములిచ్చాం. హైదరాబాద్లో రహేజా మైండ్ స్పేస్లో లక్ష మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రహేజా గ్లోబల్ బిల్డ్ కాపబులిటీ సెంటర్లు నిర్మిస్తుంది. మేం భూములిచ్చిన ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే. రహేజా వాళ్ళు లక్ష ఎకరాల్లో నిర్మాణాలు చేసి సాఫ్ట్వేర్ కంపెనీలకు అ÷-దదెకు ఇస్తారు. మేము పారదర్శకంగానే వాళ్లకు భూములు ఇస్తున్నాం. దానివల్ల వాళ్లు చేసిన నిర్మాణాల్లో పెద్ద ఎంఎన్సీ కంపెనీలకు ఇచ్చాం తప్ప అయానా.. గయానా కంపెనీలకు ఇవ్వలేదు' అని బదులిచ్చారు.

# ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్



మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ , డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌వ÷-లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు చివరి దశలో ఉన్నాయని, ఓటీలు ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌పై పెరుగుతున్న రోగుల ఒత్తిడిని తగ్గించేందుకు టిమ్స్ సనత్‌నగర్ ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ నిర్వహణకు అవసరమైన ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. పూర్తిగా కొత్త హాస్పిటల్ అయినందున.. డీఎంఈ, నిమ్స్ పరిధిలోని సీనియర్ డాక్టర్ల సేవలను సనత్‌నగర్ టిమ్స్‌లో వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇప్పటికే నగరంలోని పలు కార్పొరేట్ హాస్పిటల్స్, నిమ్స్, ఎయిమ్స్‌లో అనుసరిస్తున్న పద్ధతులను డీఎంఈ

నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి, నివేదిక అందజేసింది. ఆయా హాస్పిటల్స్‌లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ విధానాలనే టిమ్స్‌లోనూ అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రోగులకు ఓపీ రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ-హెచ్ఎంఐఎస్ (।-ఊఓఎ÷ూ) సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అనుసంధానించాలని మంత్రి సూచించారు. రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 15 నాటికి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులన్నీ పూర్తి చేసి, ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డులు

హైదరాబాద్:రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. పక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

హైదరాబాద్: తాను కచ్చితంగా రాజకీయ పార్టీని స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు. గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. చిన్న వారికి లాభం జరగలేదని తెలిపారు. కానీ మెగా కృష్ణారెడ్డి మాత్రమే కుబేరుడు అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. అలాగే ఉద్యమకారులకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలంటూ ప్రొఫెసర్ కోదండరాంకు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. ప్రో.కోదండరాం, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరుల లాంటి వారి వల్లే సీఎం రేవంత్ రెడ్డిని ఉద్యమకారులు నమ్మారన్నారు. అయితే రెండేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రొ.కోదండరాంను ఈ సందర్భంగా కవిత సూటిగా ప్రశ్నించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సంక్షేమ బోర్డు ప్రకటన చేయాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో 25 శాతం కోటాను ఉద్యమకారుల పిల్లలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన ఆరేండ్ల తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పెట్టారని మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. 1995లో వరంగల్ డిక్లరేషన్ తో మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆమె చెప్పారు. స్వరాష్ట్ర ఉద్యమంలో మారోజు వీరన్న, గద్దర్ లాంటి వారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ తెలంగాణ గడ్డపై విరామం లేకుండా ఒకదాని తర్వాత మరొక ఉద్యమం కొనసాగుతూనే వచ్చిందన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారని, నిప్పుకణికలా మండుతున్న ఉద్యమాన్ని అగ్గిరాజేసిందని అన్నారు. 2014లో తెలంగాణ తెచ్చుకున్నంక ఉద్యమకారులకు దక్కుతదని అనుకున్నమో వారికి న్యాయం జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని ఎక్కడైనా ఉద్యమకారులకు పదవులు దక్కితే వారు మిగతా వారిని పురుగులను చూసినట్లు చూశారని విమర్శించారు. 'తెలంగాణ ఉద్యమ సమయంలో మనను కొట్టించారో వారు సార్ పక్కనే చేరింద్రు.. కేశవరావు జాదవ్ చనిపోతే ఆయనకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయా..? జయశంకర్ బొమ్మ కేబీఆర్ పార్కు వద్ద పెట్టాలని నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ను పదే పదే అడిగిన.. సుప్రీంకోర్టు తీర్పు అడ్డొచ్చింది.. ట్యాంకు బండ్ మీద పెడతామన్న పెట్టుకోలేక పోయినం.. అక్కడున్న ఆంధ్రోళ్ల విగ్రహాలు తీస్తరని అనుకున్నం... తీయకపోతివి.. కనీసం మనోళ్ల విగ్రహాలైన పేట్టకపోతివి.. ఆ బాధ వెంటాడుతూనే ఉన్నది. ఇప్పుడొచ్చినైన ఎవరి బొమ్మలు పెడుతుండో అర్థం కాని పరిస్థితి ఉంది. ఉద్యమానికి వ్యతిరేకంగా గన్ను పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డిని గెలిపించుకున్నం.. ఆయనకు ఏం సోయి ఉంటది తెలంగాణ అంటే. రవీంద్ర భారతిలో గద్దర్, బిరదరాజు రామరాజు, సుద్దాల విగ్రహాలు ఉండాల్సింది... ఎవరి విగ్రహాలున్నాయి. చేతులో ఉన్నప్పుడు చేసుకోలేదు. ఇప్పుడు మన చేతులో పోరాటం తప్ప ఏమీ లేదు. ఇప్పుడు పోరాడితేనే ఉద్యమ కారులకు న్యాయం జరుగుతుంది.'

# పోలీసులపై దురుసు ప్రవర్తన

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై కేసు నమోదు

సంగారెడ్డి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది. బుధవారం సంగారెడ్డి పోలింగ్ బూత్ వద్ద జరిగిన సంఘటనపై ప్రెస్‌నోట్‌లో వివరణ ఇచ్చారు జగ్గారెడ్డి. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ నాయకుడిని సీఐ గల్లా పట్టుకొని ఈడ్చుకొచ్చి కొట్టారని తెలిపారు. తన పార్టీ నాయకుడిని రక్షించుకోవడానికి బూత్‌కు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీఐ... తమ పార్టీ నాయకుడిని అవమానించారని తెలిపారు. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగిందని జగ్గారెడ్డి వివరించారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని.. కానీ పది మంది మధ్యలో తమ పార్టీ నాయకుడికి సీఐ చేసిన అవమానం పోగొట్టడానికి బూత్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను సీఐ లేదా తాను ఉల్లంఘించినా.. అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అందరూ దానిని స్వాగతించాలని అన్నారు. న్యాయస్థానంలో ఎవరి తప్పు, ఎవరి ఒప్పు తేలుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను నిన్న సాయంత్రం 5 గంటలకే వదిలేశానని చెప్పారు. సంగారెడ్డిలో జరిగిన సంఘటనను కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో తిప్పారని మండిపడ్డారు. అధికారులపై జగ్గారెడ్డి దాడి చేస్తున్నారంటూ పదేపదే ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. 'గతంలో కేటీఆర్ ఒక పోలీసు అధికారిని బూతు పదజాలంతో తిట్టారు. తెలంగాణ పోలీసులను తన్ని, తిట్టి, 'ఆంధ్రోళ్లకు పుట్టారా' అంటూ హరీశ్ రావు నీచంగా మాట్లాడారు' అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందుగా కేటీఆర్, హరీశ్ రావు తిట్టిన విషయాలకు సమాధానం చెప్పి, ఆ తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవుపలికారు

# సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

## సమ్మెతో పూర్తిగా నిలిచిన పనులు

పెద్దపల్లి: దేశవ్యాప్త సమ్మెలోభాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ-3, అర్జీ-2, ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )**

ఫిబ్రవరి 12వ తేదీన శ్రీశైలంమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా విశిష్ట స్థానం కలిగిన శైవక్షేత్రమని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై మంత్రికి వివరాలు అందజేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ....



**ఉత్తేజిత ( శ్రీశైలం ప్రతినిధి )**

ఫిబ్రవరి 12వ తేదీన అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన నంద్యాల జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యాలను మరియు బందోబస్తు ఏర్పాట్ల గురించి తెలుసుకునేందుకు శ్రీశైల క్షేత్రం నందు లడ్డు కౌంటర్, శివాజీ గోపురం, అమ్మవారి దేవాలయం, గుడి లోపలి ప్రదేశంలోనే వివిధ ప్రాంతాలు, నాగుల కట్ట, చంద్రావతి కళ్యాణ మండపం, ఎగ్జిట్ ఎంట్రన్స్, హరిహరరాయ గోపురం,మొదలగు ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

## పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 12 :**

నందికొట్కూరు పట్టణానికి మాల్యాల పంప్ హౌస్ నుండి వచ్చే పైప్ లైన్ లీకేజీలను మరమ్మతు చేస్తున్న పనులను మునిసిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి పరిశీలించారు. అనంతరం పట్టణంలో నీటి సమస్యలు తలెత్తకుండా నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డి.ఇ. ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ దినేష్ కుమార్, మనోజ్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

న్యూఢిల్లీ: లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు లోక్ సభలో బీజేపీ ఓ నోటీసును ఫైల్ చేసినట్లు సమాచారం. అయితే, రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేయలేదని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రసంగించిన విషయం తెలిసిందే. రాహుల్ తన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్రం అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుందని, ప్రధాని మోదీ దేశాన్ని అమెరికాకు అమ్మేశాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్ లో చైనా ఆక్రమణ విషయం స్పష్టంగా ఉందని, ఆ విషయంపై సభలో మాట్లాడకుండా అధికార పక్షం తనను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. ఈ ప్రసంగంపై కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు సభలోనే అభ్యంతరం వ్యక్తం చేశారు.

# రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్



జనగామ: సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్దాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అవసరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీ



హైదరాబాద్: రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.

మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు.

చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు.

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

హైదరాబాద్: హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండాలని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఫోర్త్ సిటీకి ఉపయోగిస్తున్నారు. ఆ భూములపై హైకోర్టు ఆఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగానీ పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఇది సరికాదన్నారు. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని ఆరోపించారు.

# కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

హైదరాబాద్:ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు.

కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

అమరావతి:ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ / రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' నుంచి 'పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్' దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20?30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. ఖఓఐ÷ూజ కింద హెక్టారుకు ?40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు ఎస్సీ,ఎస్టీ రైతులకు 55శాతం, ఇతర రైతులకు 45 శాతం సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై 'ఎఆర్ఎంపి' ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

10 కిలోల గంజాయిని స్వాధీనం

హైదరాబాద్: డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపడుతున్నప్పటికీ తరచూ ఎక్కడో ఒకచోట డ్రగ్స్ కలకలం రేపుతూనే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ హైదరాబాద్ లో డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. హైదరాబాద్ లో ఈగల్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నేచర్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్ దగ్గర రూ. ఐదు లక్షల విలువజేసే 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రగ్స్ సప్లై చేస్తున్న మైనర్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న మైనర్ బాలుడు ముంబై డ్రగ్ సిండికేటర్లకు డ్రగ్ ట్రాన్స్పోర్టర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఆర్థికంగా బలహీనుడైన బాలుడిని వినియోగించుకొని ముంబై ముఠా డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు మైనర్ ను అదుపులోకి తీసుకున్నారు. 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని మైనర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు. ఆఖా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. పరారీలో ఉన్న ముంబై డ్రగ్ సరఫరాదారుల కోసం ఈగల్ టీం గాలింపు చేపట్టింది .

## రాయలసీమకు అసలు ద్రోహి చంద్రబాబే

అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదంపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.. గత ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ప్రస్తుత ప్రభుత్వాలు చెబుతుండగా వైసీపీ సీనియర్ నేత ఈ వ్యవహారంపై హాట్ కామెంట్లు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచేసిన మోసం బహిర్గతం అయ్యిందని వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.. ప్రాజెక్టుల విషయంలో క్యూసెక్కులు, టీఎంసీలకు మధ్య కనీస తేడా సైతం తెలియని వ్యక్తి మంత్రి నిమ్మల రామనాయుడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి రాయలసీమ ఎత్తిపోతల పథకం విలువ ఏలా తెలుస్తుందని ప్రశ్నించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్టుతో ఎన్ని జీవితాలు ముడిపడి ఉన్నాయన్న విషయం మంత్రికి ఏం తెలుసని ప్రశ్నించారు. రాయలసీమను ఎడారిగా మార్చబోతే దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ తెచ్చి ఊపిరి పోశారన్నారు. అప్పట్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోతిరెడ్డిపాడును అడ్డుకునేందుకు ప్రయత్నించారని చంద్రబాబు ప్రభుత్వానికి రాయలసీమ మీద ఎందుకంత కోపమో తెలియదన్నారు. చంద్రబాబే రాయలసీమకు మరణ శాసనం రాశారని తెలిపారు. 1995లో ఆల్మట్టి డ్యాం నిర్మాణాన్ని ఆపలేదు. అప్పటినుంచే చంద్రబాబు రాయలసీమ విషయంలో కుట్రలు జరుపుతున్నారని తెలిపారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్టుపై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడి ప్రజలు సహించరన్నారు. ఆల్మట్టి నుండి జూరాలకు నీరు వచ్చేసరికే వాటిని పక్క రాష్ట్రాలు దోచేస్తున్నాయి. శ్రీశైలంలో 800 అడుగులకు నీరు రాకముందే తెలంగాణకు జలాలు వెళుతున్నాయి. ఇక వీటన్నిటిని దాటి ఇక రాయలసీమకు నీరు ఏప్పుడు వస్తుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం డేడ్ స్టోరేజీ వాటర్ కూడా ఉండడం లేదు. చంద్రబాబు నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలోని ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టులను మాజీ సీఎం జగన్ పూర్తి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయలసీమకు చేసిందేంటని ప్రశ్నించారు. మంత్రి నిమ్మలతో చంద్రబాబు మాట్లాడించిన మాటలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుపై ఒత్తిడి చేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పనిచేసే కార్యక్రమాల్ని ఆపించించానని తెలిపారని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.. గతంలో చంద్రబాబు ఎన్నోసార్లు విభిన్న కారణాలతో పనులను నిలిపివేశారని ఒకసారి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకపోవడంతో ఆపామని, మరలా ఇతర కారణాలు చెప్పారని విమర్శించారు. అలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును కూడా తిరస్కరించడం గురించి, అలాగే ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం స్టోరేజ్ స్థాయిని రెండింతలు పెంచుతున్న విషయం పై ఏపీ ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేకపోవడం పై కూడా ప్రశ్నించారు . గత 20 సంవత్సరాల్లో కేవలం నాలుగు సంవత్సరాలకే మాత్రమే నీటి విడుదలను ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అనేక సంవత్సరాలుగా నీటి సమస్యతో కష్టపడుతున్న రాయలసీమ ప్రజలకు నీటి ఇబ్బంది ఇంకా కొనసాగుతోందని అతడు అభిప్రాయపడ్డారు. అయితే, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంపు వల్ల అనేక ప్రాజెక్టులకు నీళ్లు రావడంలో మార్పులు చూపితే కూడా నిజానికి నీటి విడుదల విషయంలో సరైన సమాధానాలు లేవని వ్యాఖ్యానించారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయకపోతే ఉద్యమిస్తాం! సిఐటియు




ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 12 గూడూరు

లేబర్ కోడ్ ల రద్దుకై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది,, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు నాయకులు పూలమాల వేయడం జరిగింది,అనంతరం కార్మిక ప్రదర్శన గూడూరు వాల్మీకి దేవాలయం దగ్గర నుండి రాజా వీధి,గొల్లవీధి,తూర్పు బీసీ కాలనీ, కర్నూల్ రోడ్డు నుండి పాత బస్టాండ్ వరకు జరిగింది,, పాత బస్టాండ్ లో సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా నాయకులు దివాకర్,డివిజన్ కార్యదర్శి జే,మోహన్ లు మాట్లాడుతూ! కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల డబ్బులు కోట్ల రూపాయలు దోచుకుని బడా పెట్టుబడిదారులకు పంచి పెడుతున్నది, కార్పొరేట్ల ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందనీ, బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకున్నారని, ఈ చట్టాల వలన కార్మికులకు స్వేచ్ఛగా అండగా తమ కోరికలను అడగడానికి పోరాటం చేయడానికి హక్కు ఉండేదనీ, ప్రస్తుతం అన్ని చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు కోడ్ లు మార్చడం జరిగిందనీ, ఈ కోడ్ ల వల్ల దేశంలో ఉన్నటువంటి కార్మికులు తన ఉపాధిని కోల్పోతున్నారనీ, ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మికులు తన హక్కులను పోరాటం చేయడానికి అడ్డంకులు ఏర్పడతాయనీ, ఇప్పటివరకు కార్మికులకు ఈఎస్ఐ వర్తించాలంటే పదిమంది ఒక యజమాని కింద పని చేయొచ్చని,దానిని 30 మందికి లేబర్ కోడ్స్ గామార్చారు ఒక కాంట్రాక్టర్ కింద ఇప్పటివరకు 20 మంది కార్మికులు పనిచేస్తే ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ కనీస వేతనాలతో సహా అన్ని హక్కులు వర్తించేవని, ఇప్పుడు లేబర్ కోడ్ లో దానిని 50 మంది ఉంటేనే వర్తిస్తాయని, అంటే పదిమంది ఉంటే ఎలాంటి హక్కులు అడగకూడదని దుర్మార్గమైన ఆలోచనతో ఈ కోడ్ లు తీసుకొచ్చారనీ, అలాగే 8 గంటల పని విధానం గత బ్రిటిష్ ప్రభుత్వం నుండి పోరాటం చేసి కార్మికులు సాధించుకున్నారని, ప్రస్తుత కోడ్ లో ఆ విధానాన్ని 12 గంటలకు మార్చారనీ, ఓవర్ టైం కు అదనపు జీతం కూడా చెల్లించకుండా చేశారనీ, ఇప్పటివరకు ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం ఏడుగురు కార్మికులు ఉంటే చాలు వారు సొంత యూనియన్ పెట్టుకోవచ్చు అలాంటిది ఇప్పుడు తెచ్చిన కోడ్ లో 100 మంది లేదా అంతకు పైగా ఉంటేనే యూనియన్లు పెట్టుకోవాలంటున్నారనీ, అంటే చిన్నపాటి పరిశ్రమలు కార్మికులపై పెత్తనం చెలాయించడానికి ఇది ఒక దారి ఇప్పటివరకు వేతనాలు పెంచుకునే హక్కు కార్మికులకు ఉండేది ప్రస్తుతం కార్మికులు తమ వేతనాలను పెంచమని పోరాటాలు చేసే హక్కు కూడా లేదని కోడ్ తీసుకొని వచ్చారు ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్య ఈ నల్ల కొడ్ల వలన దేశంలో ఉన్న కార్మికులందరూ తీవ్ర ఇబ్బందులు పడతారని,, అలాగే ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేసి ఇప్పటివరకు గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి గ్యారెంటీ పోయిందనీ,ప్రాణాలు పోయినా అడిగే దిక్కులేదనీ, మహాత్మా గాంధీ పేరున తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి పథకాన్ని జి రాంజీ పేరు మీద మార్చడం 90 శాతం ఇస్తున్నటువంటి కేంద్ర నిధులను 60 శాతానికి కుదించడం చాలా దుర్మార్గం అంటే గ్రామీణ ప్రజలకు 60 శాతం నిధులతో ఉపాధి ఎలా దొరుకుతుందని, వ్యవసాయ రంగంలో మోడీ ప్రభుత్వం అమెరికా రాజ్యానికి తల వంచి మన రైతులు పండించిన పంటకు ఎగుమతి చేస్తే ఒక్క రూపాయి కూడా అగ్రరాజ్యం సుంకం చెల్లించదు, అదే అమెరికా నుండి దిగుమతి చేసుకుంటే 18% సుంకం కట్టాలనీ అమెరికా షరతులు విధించిందని, దీనిపైన ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం దుర్మార్గమైనటువంటి చర్యఅని, భారతదేశంలో ఉన్నటువంటి రైతాంగం మొత్తం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తెచ్చిన అప్పులు కట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందనీ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దుచేసి, ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతో ప్రారంభించాలని,అలాగే కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసి కనీ కనీస వేతనాలు అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి రైతు వ్యవసాయ కూలీలు కార్మికులు అందరికీ సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు సుజాత,రత్నమ్మ, ఇందుమతి,అన్నమని,మహేశ్వరి,ఆశ వర్కర్లు శేషమ్మ, వీరలక్ష్మి, హుస్సేన్ బీ,హమాలి సంఘం నాయకులు కృప,మధు,నాగేష్, సుధాకర్,ప్రతాప్,చిరంజీవి,విఓఏ సంఘం నాయకులు రంగన్న, నాగేష్, సుంకన్న,మున్సిపల్ నాయకులు గుంతన్న,దుర్గన్న,ఆర్పిలు భారతి, యశోద,విఆర్ఏ రంగన్న,నాగప్ప,ఆటో కార్మికులు దాస్,శేఖర్, స్వచ్ఛభారత్ కార్మికులు వెంకటన్న, బతుకన్న,డప్పు కళాకారులు భగవంతు,శేషన్న,స్కావెంజర్స్ రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రాల స్థలాల కోసం వినతి!

ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 12 సి.బెళగల్



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతనంగా మంజూరైన ఆరోగ్య కేంద్రాల స్థలాల కోసం,కోడుమూరు పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ కర్రెన్న,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి. తరుణ్ కు వినతి పత్రాన్ని అందించారు.ఆర్ఐ మాట్లాడుతూ మీ వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందిస్తామని తెలిపారు.అనంతరం డిఇ మాట్లాడుతూ మండలంలో నూతనంగా సి.బెళగల్,యనగండ్ల, సంగాల, గ్రామాలకు ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని ఒక్కో ఆరోగ్య కేంద్రానికి అంచనా విలువ 42 లక్షల రూపాయలని తెలియజేశారు. వినతి పత్రాన్ని అందించుటలో కాంట్రాక్టర్ కృష్ణమూర్తి గౌడ్, సి.బెళగల్ తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో హోరెత్తిన ప్రజాగళం




**-- రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్..**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై చలో పటేల్ సెంటర్ పిలుపు..**

**4 లేబర్ కోడ్‌ల రద్దు డిమాండ్ -- ఐఎఫ్టీయూ, రైతుకూలీ సంఘాల ఆందోళన..**

ఉత్తేజిత ప్రతి నిధి.. నందికొట్కూర్. ఫిబ్రవరి.12

కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా, కిసాన్ మోర్చా పిలుపుమేరకు నందికొట్కూరు పట్టణంలో గురువారం కార్మికులు, రైతులు భారీ నిరసన చేపట్టారు. పాత బస్టాండ్ నుంచి పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన నిరసనకారులు, అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దాదాపు గంటపాటు రహదారి దిగ్బంధించడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు మజీద్ మీయా అధ్యక్షతన జరిగిన సభలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. నరసింహులు, అఖిల భారత కిసాన్ మహాసభ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

వారు మాట్లాడుతూ, చారిత్రక పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలోని తెలుగుదేశం--జనసేన కూటమి ప్రభుత్వం కూడా దీనికి మద్దతుగా 10 గంటల పని దినాన్ని అమలు చేయాలని చూస్తోందని ఆరోపించారు.

# తిరుమల లడ్డూ నెయ్యి టెండర్లలో హెరిటేజ్ ప్రమేయం?

## సీఎం సమాధానం చెప్పాలి

## కోడుమూరు నియోజకవర్గ వైయస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ డిమాండ్

ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 12 కోడుమూరు



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ఉపయోగించే నెయ్యి కొనుగోలు, టెండర్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ ప్రమేయం ఉందని కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆరోపించారు. కర్నూలులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.డాక్టర్ సతీష్ మాట్లాడుతూ, హెరిటేజ్ సంస్థ వెబ్‌సైట్‌ను పరిశీలిస్తే నారా భువనేశ్వరి ఫోటోతో పాటు 'ఇందాపూర్ డెయిరీ మిల్క్ ప్రొడక్ట్స్' సంస్థను వారి మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా చూపుతున్నట్లు తెలిపారు. ఇదే ఇందాపూర్ సంస్థ 2014లో రూ.306 ధరకు సుమారు 16.50 లక్షల కిలోల నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు వెల్లడించారు. అలాగే 2013 నుంచి 2019 మధ్య కాలంలో ప్రీమియర్ డెయిరీ ఆగ్రోఫుడ్స్ సంస్థ కూడా రూ.320, రూ.273, రూ.332 ధరల మధ్య దాదాపు 40 లక్షల కిలోల నెయ్యిని సరఫరా చేసినట్లు సిట్ ఛార్జిషీట్‌లో నమోదు అయ్యిందని గుర్తు చేశారు.గతంలో కేజీ నెయ్యి రూ.300 లోపే స్వచ్ఛంగా ఎలా ఇస్తారంటూ ప్రశ్నించిన చంద్రబాబు, తన హయాంలో తక్కువ ధరలకు కొనుగోలు జరిగినప్పుడు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని సతీష్ విమర్శించారు. అదే సంస్థ గతంలో రూ.278 ధరకు నెయ్యి సరఫరా చేసినప్పటికీ, ప్రస్తుతం అదే సంస్థ కేజీ ధరను రూ.658కు పెంచి టెండర్లు దాఖలు చేయడం వెనుక అసలు కారణం ఏమిటో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.2014లో ఎల్-1గా కర్ణాటక మిల్క్ ఫెడరేషన్, ఎల్-2గా ఇందాపూర్ సంస్థ కలిసి కాంట్రాక్ట్ పొందిన విషయాన్ని గుర్తు చేస్తూ, 2025లో కూడా ఇదే సంస్థలు టెండర్లలో పోటీ పడటం వెనుక భారీ లాలూచీ ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అధిక లాభాల కోసం నెయ్యి ధరలను కృత్రిమంగా పెంచిన అవకాశాలను కూడా ఆయన ప్రస్తావించారు. హెరిటేజ్ సంస్థ పేరును బయటకు రాకుండా ఇందాపూర్ సంస్థ పేరుతో నెయ్యి సరఫరా జరిగిందని ఆరోపించిన సతీష్,ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా జరిగిన లావాదేవీలపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు.తిరుమల వంటి పవిత్రక్షేత్రానికి సంబంధించిన ప్రసాదాల విషయంలో పారదర్శకత ఉండాలని, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదిమూలపు సతీష్ గారు కోరారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మండల వైస్ ఎంపీపీ నెహెమియా, జిల్లా ప్రధాన కార్యదర్శి పార్టీ హనుమంత రెడ్డి, సి బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి,కర్నూలు మండల కన్వీనర్ మోహన్ బాబు,కోడుమూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ వైయస్సార్సీపి అధ్యక్షులు బొజ్జన్న, కర్నూలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ ,సామెల్, ప్రభుదాస్,రంగన్న, శ్రీధర్,పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ మరియుఎక్సైజ్ అధికారుల ఆదేశాలతో దాడులు



ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 12 :

నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు వివరాలు తెలియజేస్తూ శ్రీశైలం దేవస్థానం వెనక ఉండే కొత్తపేట అనే ప్రాంతంలో దేశావత్ నాగరాజు అనే వ్యక్తి వద్ద తెలంగాణ మద్యం బాటిల్లు (49) బాటిలను సీజ్ చేసి అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది అని అన్నారు. మరియుమేకల బండ ప్రాంతంలో వద్దే లక్ష్మీదేవి అనే మహిళ మోటార్ సైకిల్ టైర్లో దాచిపెట్టిన (16) మద్యం బాటిల్లను గుర్తించి సీజ్ చేసి, ఆమెను అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది అని అన్నారు. ఈ దాడులు అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో ఆత్మకూరు సీఐ మోహన్ రెడ్డి, ఆళ్లగడ్డ సిఐ విజయకుమార్, నంద్యాల స్క్వాడ్ సిఐ లక్ష్మణ్ దాసు, నందికొట్కూరు సిఐ రామాంజనేయులు, కోయిలకుంట్ల ఎస్సై సందీప్ యాదవ్, ఎస్.ఐ శ్రీనివాసులు మరియు వారి వారి సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు అని అధికారులు తెలియజేశారు.

# గీత కులాల బ్రాందీ షాప్ కు గజేట్ విడుదల

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 12:



నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు, ఎక్సైజ్ ఎస్సై జప్రూలా ప్రకటన ద్వారా మీడియాకు తెలియజేస్తూ గీత కులాల బ్రాంది షాప్‌కు గజెట్ విడుదల చేయబడినది. ఈ సందర్భంగా నందికొట్కూరు స్టేషన్ పరిధిలోని పగిడ్యాల మండలంలో గీత కులాల బ్రాంది షాప్ నిర్వహణ కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి అని అన్నారు.ఈ షాప్ గౌడ కులస్థులకు రిజర్వు చేయబడినది. కాబట్టి గౌడ కులస్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను అని అన్నారు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేది: 21-02-2026 సాయంత్రం 5.00 గంటల లోపల.దరఖాస్తులు నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌లో లేదా నంద్యాల జిల్లా పరిధిలోని ఏ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌లోనైనా సమర్పించవచ్చు.

లాటరీ తేది: 23-02-2026 ఉదయం 8.00 గంటలకుస్థలం: వి.సి. హాల్, కలెక్టర్ కార్యాలయం, నంద్యాలనంద్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ నిర్వహించబడును అని,

ఆసక్తి గల అర్హత కలిగిన గౌడ కులస్థులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు.

# కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు......

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో దేవనకొండలో భారీ ర్యాలీ ,బహిరంగ సభ...

దేవనకొండ ఫిబ్రవరి 12(ఉతేజిత)



కార్మిక, రైతు, కూలీల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కష్టపడుతున్నాయని పేదలను కొట్టి పెద్దలకు విందు భోజనం పెడుతున్నారని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్ లు పేర్కొన్నారు.గురువారం దేశవ్యాప్తంగా దుర్మార్గమైన లేబర్ కోడ్ల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కాపాడుకునేందుకు, కనీస వేతనాలు, రైతుల గిట్టుబాటు ధరలపై, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి బస్టాండ్ వరకు కార్మికులు, కూలీలు, రైతులు, స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్మిక ,రైతుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.స్థానిక బస్టాండులో కార్మిక సంఘం నాయకులు నరసారావు, అశోక్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, శ్రమశక్తిని, ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాయని అన్నారు. మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతీయం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ప్రజా సమస్యలను పక్కదో పట్టిస్తున్నాయని ఆరోపించారు. అవకాశవాద ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు అందరూ సిద్ధం కావాలని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడం వల్ల కార్మికుల హక్కులకు భంగం వాటిల్లుతుందని, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచాలని, భేరసారాల హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, పనిగంటలు ఎనిమిది నుండి 12 గంటలకు పెంచడం పై, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీల లకు సమగ్ర కార్మిక సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమ తీవ్రతను తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కూలీలు, కార్మిక, రైతు, యువజన , విద్యార్థి సంఘాల నాయకులు మాధవ కృష్ణ, మహబూబ్ బాషా, బజారి, కండప్ప ,రాజశేఖర్, కృష్ణ, భాస్కర్, బడే సాహెబ్, కెపి రాముడు సుధాకర్ రవీంద్ర, మహీంద్రా, నాగేంద్ర, రాజన్న, బలరాముడు, సూరి ,అనిల్, నాగరాజు , జ్యోతిలక్ష్మి, మాభూన్నీ,లక్ష్మీదేవి సరోజ మంగమ్మ, విజయలక్ష్మి, తులసి, రాధా, మీనా, వెంకటలక్ష్మి,యూసుఫ్, వీరేంద్ర, ,కృష్ణ, భాస్కర్, దుబ్బన్న, నరేష్, రాముడు, భాష పాల్గొన్నారు.

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷– జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ఢోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం



నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ పక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి

అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె ఆముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ ఆముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని

విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన

ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్దంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది.

# ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

**500 మంది నుంచి**
**270 కోట్లు వసూళ్లు**
**ఎనిమిదేళ్లయినా**
**అతీగతీ లేని ప్రాజెక్టు**
**ఫిర్యాదుతో పోలీసుల**
**కేసు నమోదు**

హైదరాబాద్: ఊదరగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపోతున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా

అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్టక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఎ÷–లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఎ÷–లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఎ÷–లాట్ల కొనుగోలుదారులకు ఎ÷–లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళ్లు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూర్తయింది. అ, ఆ టవర్ల బేస్‌మెంట్లు మాత్రమే పూర్తి చేశారు. ఇ, ఈ టవర్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. నమోదు గడువు ఇప్పటికే రెండుసార్లు పొడిగించగా.. ఈ ఏడాది జూన్‌లో అది కూడా ముగియనుందని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో డిసెంబర్ 2024, డిసెంబర్ 2025లో ఎ÷–లాట్లు హ్యాండ్ ఓవర్ చేస్తామని చెప్పి మోసం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. వైట్ వాటర్స్ యజమాని అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లిస్తే అతి తక్కువ ధరకే ఎ÷–లాట్ ఇస్తామంటూ అందరిని నమ్మించాడు అజయ్. దీంతో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో వచ్చిన దీనిని ఆకర్షితులై చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక్షచి పోలీసులకి ఇప్పటివరకు వందమంది కాంటాక్ట్ అయ్యారు. మరోవైపు పోలీస్ కేసు నుంచి తప్పించుకునేందుకు అజయ్ కొత్త నాటకానికి తెర తీసినట్టు బాధితులు చెబుతున్నారు.

# టాయ్‌లెట్ పేపర్ కన్నా నీచంగా వాడేసారు

ఇస్లామాబాద్: ఒక దేశానికి ఇంత కంటే అవమానం ఏముంటుందీ.. ప్రతి దానికీ అడుక్కోవటం మొదలైతే ఇంత కన్నా విలువ ఎవరిస్తారు.. పక్క దేశంపై ఏడుపులు, పెడబొబ్బులు.. దాడులు.. కుట్రలు, విధ్వంసంతో నిత్యం హింసతో బతికే దేశానికి ఇంత కంటే గౌరవం ఎవరిస్తారు.. ఇవన్నీ మన పక్కనే ఉన్న పాకిస్తాన్ దేశం గురించే.. పాకిస్తాన్ దేశాన్ని టాయిలెట్ పేపర్ కంటే నీచంగా.. నీచాతి నీచంగా చూస్తున్నారని స్వయానా రక్షణమంత్రి వాపోయారు. స్వయంగా పాక్ పార్లమెంట్‌లో ఏడుస్తూ చెప్పిన మాటలు.. పాకిస్తాన్ దేశం గౌరవం అమెరికా దగ్గర ఎలా ఉంది అంటే.. టాయిలెట్ పేపర్.. టిష్యూ పేపర్ కంటే నీచంగా ఉందంటూ ఆయన మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్ ఖవాజా ఆ దేశ పార్లమెంట్ సాక్షిగా షాకింగ్ కామెంట్స్ చేశారు. అమెరికా తన సొంత ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌ను టాయిలెట్ పేపర్ కంటే దారుణంగా వాడుకుని వదిలేసిందని వాపోయారు. అమెరికాతో సత్సంబంధాలు పాకిస్తాన్‌ను బలహీనపరిచి అస్థిరంగా మార్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1999 తర్వాత అమెరికాతో కలిసి పనిచేయాలని పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయం దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. పాకిస్తాన్ ఎప్పుడూ తమకు సంబంధం లేని యుద్దాల్లోకి లాగబడిం దని ఆయన బహిరంగంగా అంగీకరించారు. అమెరికా తన రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం



**అనవసర యుద్ధాల్లోకి**
**మమ్మలను లాగారు**
**అఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో**
**పాల్గొనడంతో తీరని నష్టం**
**అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు**
**గుప్పించి పాక్ రక్షణ మంత్రి**

తమ దేశాన్ని వాడుకొందని అన్నారు. తర్వాత తమను టాయిలెట్ పేపర్ కంటే ఘోరంగా తీసిపారేసిందన్నారు. అఫ్గానిస్థాన్ విషయంలో 1999 తర్వాత అమెరికాతో చేతులు కలపడం తాము చేసిన పెద్ద తప్పిదమని అన్నారు. దీనివల్ల దేశం చాలా నష్టపోయిందని.. దాని పర్యవసానాలను ఇప్పటికీ అనుభవిస్తోందని వాపోయారు. 1999లో అప్పటి పాక్ సైన్యాధిపతి జనరల్ పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని సైన్యం.. ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేసి అధికారాన్ని చేజిక్కించు కుందని ఆసిఫ్ ఖవాజా అన్నారు. 2001 తర్వాత అమెరికా మద్దతుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి తాలిబన్లకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అయితే, తాలిబన్లు తిరిగి తమపై హింసకు పాల్పడ్డారన్నారు. తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అగ్రరాజ్యం తమకు ఎటువంటి సహాయం చేయలేదని ఆరోపించారు. ఆఫ్ఘాన్‌పై అమెరికా చేసిన యుద్దానికి పాక్ మద్దతు ఇవ్వడం ద్వారా తాలిబన్లకు పాకిస్తాన్ వ్యతిరేకంగా మారిందని ఒప్పుకున్నారు. అమెరికా చివరికి ఈ ప్రాంతం నుండి వైదొలగడంతో పాకిస్తాన్ దీర్ఘకాలిక హింస, తీవ్రవాదం, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నారు. అమెరికాను సంతృప్తి పరచడానికే పాక్ మాజీ సైనిక పాలకులు జియా–ఉల్–హక్, పర్వేజ్ ముషారఫ్ ఆఫ్ఘనిస్తాన్ యుద్ధంలో చేరారని పేర్కొన్నారు. మనం ఎదుర్కొన్న నష్టాలను ఎప్పటికీ భర్తీ చేయలేమని.. పాకిస్తాన్ చేసిన తప్పులను తిరిగి మార్చలేనివి అని అన్నారు. ఇటీవల అమెరికాతో పాక్ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు

వ్యతిరేకంగా పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్ ఖవాజా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# రాయలసీమకు అసలు ద్రోహి చంద్రబాబే

అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదంపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.. గత ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ప్రస్తుత ప్రభుత్వాలు చెబుతుండగా వైసీపీ సీనియర్ నేత ఈ వ్యవహారంపై హాట్ కామెంట్లు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచేసిన మోసం బహిర్గతం అయ్యిందని వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.. ప్రాజెక్టుల విషయంలో క్యూసెక్కులు, టీఎంసీలకు మధ్య కనీస తేడా సైతం తెలియని వ్యక్తి మంత్రి నిమ్మల రామనాయుడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి రాయలసీమ ఎత్తిపోతల పథకం విలువ ఏలా తెలుస్తుందని ప్రశ్నించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్టుతో ఎన్ని జీవితాలు ముడిపడి ఉన్నాయన్న విషయం మంత్రికి ఏం తెలుసని ప్రశ్నించారు. రాయలసీమను ఎడారిగా మార్చబోతే దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ తెచ్చి ఊపిరి పోశారన్నారు. అప్పట్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోతిరెడ్డిపాడును అడ్డుకునేందుకు ప్రయత్నించారని చంద్రబాబు ప్రభుత్వానికి

రాయలసీమ మీద ఎందుకంత కోపమో తెలియదన్నారు. చంద్రబాబే రాయలసీమకు మరణ శాసనం రాశారని తెలిపారు. 1995లో ఆల్మట్టి డ్యాం నిర్మాణాన్ని ఆపలేదు. అప్పటినుంచే చంద్రబాబు రాయలసీమ విషయంలో కుట్రలు జరుపుతున్నారని తెలిపారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్టుపై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడి ప్రజలు సహించరన్నారు. ఆల్మట్టి నుండి జూరాలకు నీరు వచ్చేసరికే వాటిని పక్క



రాష్ట్రాలు దోచేస్తున్నాయి. శ్రీశైలంలో 800 అడుగులకు నీరు రాకముందే తెలంగాణకు జలాలు వెళుతున్నాయి. ఇక వీటన్నిటిని దాటి ఇక రాయలసీమకు నీరు ఏప్పుడు వస్తుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం డేడ్ స్టోరేజీ వాటర్ కూడా ఉండడం లేదు. చంద్రబాబు నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలోని ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టులను మాజీ సీఎం జగన్ పూర్తి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయలసీమకు చేసిందేంటని ప్రశ్నించారు. మంత్రి నిమ్మలతో చంద్రబాబు మాట్లాడించిన మాటలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుపై ఒత్తిడి చేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పనిచేసే కార్యక్రమాల్ని ఆపించించానని తెలిపారని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.. గతంలో చంద్రబాబు ఎన్నోసార్లు విభిన్న కారణాలతో పనులను నిలిపివేశారని ఒకసారి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకపోవడంతో ఆపామని, మరలా ఇతర కారణాలు చెప్పారని విమర్శించారు. అలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును కూడా తిరస్కరించడం గురించి, అలాగే ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం స్టోరేజ్ స్థాయిని రెండింతలు పెంచుతున్న విషయం పై ఏపీ ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేకపోవడం పై కూడా ప్రశ్నించారు . గత 20 సంవత్సరాల్లో కేవలం నాలుగు సంవత్సరాలకే మాత్రమే నీటి విడుదలను ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు.

# రుణం తిరిగి చెల్లించిన అంబానీ.. దూసుకెళ్తున్న రిలయన్స్ షేర్లు..



ఒకప్పుడు దిగ్గజ పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా ఉన్న అనిల్ అంబానీ.. తర్వాతి కాలంలో తన ప్రాభవాన్ని కోల్పోయారు. అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈ క్రమంలోనే తన కంపెనీల షేర్లు కూడా కుదేలయ్యాయి. గరిష్ట స్థాయిల నుంచి దిగొచ్చాయి. అయితే ఇప్పుడు ఒక సానుకూల ప్రకటనతో షేర్లు దూసుకెళ్తున్నాయి. వరుసగా అప్పర్‌స ర్క్యూట్లు కొడుతుండటం విశేషం.
అనిల్ అంబానీ.. ఒకప్పుడు తన సోదరుడు ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, భారత్‌లోనే అత్యంత కుబేరుడు అయిన ముకేశ్ అంబానీ కంటే అత్యంత ధనవంతుడు. అయితే కాలం గడుస్తున్న కొద్దీ అనిల్ అంబానీ తన సంపద కోల్పోతూ వచ్చారు. బ్యాంకుల వద్ద అప్పులు ఎక్కువగా తీసుకొని వాటిని చెల్లించలేకపోయారు. వ్యాపారాల్లో నష్టాలు వచ్చాయి. దీంతో అంబానీ ఒక దశలో దివాలా తీసినట్లు స్వయంగా ప్రకటించారు. వేల కోట్లుగా ఉన్న ఆస్తులు వందల కోట్లకు చేరాయి. అనిల్ అంబానీకి ఇక ఇప్పుడు మంచి రోజులు వచ్చిన ట్లే కనిపిస్తోంది. ఇన్ని రోజులు మీడియాకు దూరంగా ఉన్న ఆయన కొద్ది రోజుల కిందట ముకేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ కార్యక్రమంలో కనిపించారు.
తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ.. ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డీబీఎస్ బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాల్ని సెటిల్ చేసినట్లు తెలిసింది. ఈ క్రమం లోనే రిలయన్స్ పవర్ షేర్లు ఇవాల్టి సెషన్‌లో దూసుకెళ్లాయి. ప్రస్తుతం వార్త రాసే సమయం లో దాదాపు 5 శాతం లాభంతో రూ. 23.90 వద్ద ఉంది. ఇక గత 5 రోజుల్లో చూసుకుంటే ఏకంగా 20 శాతానికిపైగా షేరు పుంజుకుంది. ఈ స్టాక్ ఏడాది వ్యవధిలోనే ఏకంగా 130 శాతానికిపైగా ఎగబాకింది.
రిలయన్స్ పవర్ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 33.15 కాగా.. కనిష్ట విలువ రూ. 9.05 గా ఉంది. గత నాలుగేళ్లలో ఈ స్టాక్ 2 వేల శాతానికిపైగా పెరిగింది. 2020 మార్చి 27న రూ.1.13 వద్ద ఉండగా.. ఇప్పుడు రూ. 23 లెవెల్‌కు చేరుకుంది. రిలయన్స్ పవర్ ఎంక్యాప్ ప్రస్తుతం రూ. 9.11 వేల కోట్లుగా ఉంది. మరోవైపు రిలయన్స్ పవర్ పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి రూ. 2100 కోట్ల మేర బకాయిలు ఉండగా.. దీనిని కూడా తిరిగి చెల్లించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ స్టాక్ కూడా భారీగా పెరుగు తోంది. ఇవాళ 5 శాతాని కిపైగా పెరిగి ఇంట్రా డేలో రూ. 253.40 వద్ద గరిష్టాన్ని తాకింది. ఇది 5 రోజుల్లో 27 శాతా నికిపైగా పెరగడం విశేషం. 6 నెలల్లో 44 శాతానికిపైగా ఎగబాకిం ది. ఏడాదిలోనే 70 శాతం పుంజుకుంది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 9.91 వేల కోట్లుగా ఉంది. ఇక రానున్న రోజుల్లో కూడా ఈ షేర్లు పెరిగే అవకాశాలే ఉన్నట్లు తెలుస్తోంది.

# క్రెడిట్ కార్డ్ బిల్లు కట్టలేకపోతున్నారా?




క్రెడిట్ కార్డుల వినియోగం ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. అత్యవసర సమయాల్లో ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది క్రెడిట్ కార్డు బిల్లును సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఒక మంచి ఆప్షన్ ఉందని తెలుసా? అదే క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్. మరి ఇప్పుడు దీని గురించి తెలుసుకుందాం.
మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నారా? మరి బిల్లు సకాలంలో చెల్లిస్తున్నారా? చాలా మంది ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల్ని ఎక్కువ వినియోగించి పరిమితికి మించి ఖర్చులు చేస్తున్నారు. ఇక దానిని గడువులోగా చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటప్పుడు ఆ బిల్లును ఇతర క్రెడిట్ కార్డుకు బదిలీ చేసుకోవచ్చని తెలుసా. క్రెడిట్ కార్డు చెల్లింపుల విషయంలో బ్యాలెన్స్ బదిలీ అనేది ఒక రక్షణ ఆయుధంగా పనిచేస్తుంది. ఇప్పుడు ఈ బ్యాలెన్స్ బదిలీ అంటే ఏంటో చూద్దాం. మీ దగ్గర రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయనుకుందాం. దాంట్లో మొదటి క్రెడిట్ కార్డుపై బిల్లు బకాయి ఉంది. అయితే మీరు బిల్లు చెల్లించడానికి నగదు లేకుంటే.. మొదటి క్రెడిట్ కార్డులోని బ్యాలెన్స్‌ను రెండో క్రెడిట్ కార్డుకు ట్రాన్స్‌ఫర్ చేసి కొన్నాళ్ల తర్వాత (బిల్లింగ్ సైకిల్ ప్రకారం) బిల్లు చెల్లించొచ్చు. క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ బదిలీ కోసం నెట్ బ్యాంకింగ్ సహా ఆయా క్రెడిట్ కార్డుల కస్టమర్ కేర్‌ను సంప్రదించొచ్చు. క్రెడిట్ కార్డు బిల్లు సకాలంలో చెల్లించని పక్షంలో డిఫాల్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సందర్భంలోనే బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ ఉపయోగపడుతుంది. డిఫాల్ట్ అవ్వకుండా కాపాడుతుంది. మీ దగ్గరుండే అదనపు క్రెడిట్ కార్డుకు గల 30-45 రోజుల బిల్లింగ్ సమయాన్ని ఉపయోగించుకోవచ్చు.
బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సేవలపై రుసుములు, ఇతర వడ్డీ వంటివి అమలవుతాయి. ఈ సేవలపై 1 నుంచి 5 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీ ఉండొచ్చు. రెండో కార్డుపై కూడా నిర్దేశిత పరిమితి (30-45 రోజులు) దాటాక వడ్డీ రేటు వర్తిస్తుంది. ఇవి బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. బిల్లు చెల్లించేందుకు తక్కువ టైంలో లోన్ పొందలేని పరిస్థితుల్లో ఉన్నవారు, ఇప్పటికే రుణ భారంతో ఇబ్బంది పడేవారు బకాయిల్ని చెల్లించేందుకు ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చు. ఇక క్రెడిట్ కార్డు బకాయి బ్యాలెన్స్ ఎక్కువగా ఉన్నప్పుడు పర్సనల్ లోన్ ఎంచుకోవచ్చు. దీంట్లో లోన్ తీర్చే వ్యవధి ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే హోం లోన్ ఉన్న వారు టాప్ అప్ హోం లోన్ పరిశీలించొచ్చు. తరచుగా బ్యాలెన్స్ బదిలీ అవకాశాన్ని ఎంచుకున్నప్పుడు క్రెడిట్ స్కోరు తగ్గే అవకాశం ఉంటుంది. లోన్ పొందడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డుల ఆమోదం కూడా కష్టతరమవుతుంది.

# మళ్లీ భారీగా జంప్.. లేటెస్ట్ రేట్లు ఇవే..



యూఎస్ ఫెడరల్ రిజర్వ్ దెబ్బకు బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచిన సమయంలో.. డాలర్, బాండ్ ఈల్డ్స్‌కు మంచి డిమాండ్‌తో బంగారం ధరలు పడిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని దఫాలుగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చింది. ఈ క్రమంలో కాస్త అటూఇటుగా కదలాడాయి. అయితే ఇటీవల కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని సంకేతాలు వినిపిస్తున్నాయి. దీంతో గోల్డ్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఇవాళ ఫెడ్ సమావేశం నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈసారి వడ్డీ రేట్లు తగ్గిస్తుందా? తగ్గించేదానిపై ఏమైనా సంకేతాలిస్తుందా? అనేదానిపైనే అందరి దృష్టి నెలకొంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లు పెంచితే.. బంగారం ధరలు పడుతుంటాయి. అదే తగ్గిస్తే మాత్రం.. బంగారం ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంటర్నేషనల్ మార్కెట్లలో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2158 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు స్పాట్ సిల్వర్ రేటు 25 డాలర్ల దిగువకు చేరింది. ఇక డాలర్‌తో చూస్తే రూపాయి మారకం విలువ పతనమైంది. ప్రస్తుతం రూ .123.048కి చేరింది. ఇక దేశీయ మార్కెట్లలో పుత్తడి ధరలు ఎగబాకుతున్నాయి. ఒకరోజు స్వల్పంగా తగ్గితే.. మరుసటి రోజు అంతకుమించి పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో బంగారం ధర 22 క్యారెట్లపై రూ. 420 పెరగ్గా.. తులానికి రూ. 123,800 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్స్ పసిడి ధర రూ. 460 ఎగబాకి 10 గ్రాములపై రూ. 123,330 మార్కు వద్ద ట్రేడవుతోంది. కిందటి రోజు బంగారం ధరలు వరుసగా రూ. 210, రూ. 230 చొప్పున తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా గోల్డ్ రేట్లు ఎగబా కాయి. ఇక్కడ ప్రస్తుతం తులం బంగారం రేటు 22 క్యారెట్లపై రూ. 420 పెరిగి రూ.123,950 వద్ద ఉండగా.. 24 క్యారెట్స్ స్వచ్ఛమైన బంగారం రేటు రూ. 460 ఎగబాకి రూ. 123,480కి చేరింది. ఇక బంగారం రేట్లు పెరిగిన తరుణంలో వెండి ధరలు కూడా ఎగబాకాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఇది రూ. 300పెరిగి రూ. 140,300 మార్కు వద్ద కదలాడుతోంది. మరోవైపు హైదరాబా ద్‌లో వెండి ధర రూ. 300 పెరిగి రూ. 142,300 మార్కు వద్ద కొనసాగుతోంది.
బంగారం, వెండి ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లు ఈ ధరల్ని ప్రభావితం చేస్తుంటాయి.

# లక్షల్లో సిమ్ కార్డుల రద్దుకు కేంద్రం ఆదేశాలు..



సిమ్ కార్డులకు సంబంధించి ఎన్నో స్కామ్స్ బయటపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నకిలీ లేదా తప్పుడు సిమ్‌కార్డుల్ని ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. దీని కోసం ప్రత్యేక విభాగం రంగంలోకి దిగింది కూడా. ఏకంగా భారత్‌లో 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించింది. భారత్‌లో దాదాపు 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు.. తప్పుడు/నకిలీ ప్రూఫ్స్ ఆధారంగా జారీ అయినట్లు తెలిసింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ వెల్లడించింది. తమ విశ్లేషణలో ఇది తేలిందని పేర్కొంది. ఈ మేరకు తాము ఇప్పటికే ఎయిర్‌టెల్, జియో సహా వొడాఫోన్ ఐడియా సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఇప్పటికే కొన్ని అనుమానాస్పదంగా అనిపించిన నంబర్ల లిస్ట్ విడుదల చేసి.. వాటి పత్రాల్ని తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అవి బోగస్ ప్రూఫ్స్ అని తేలిదే వెంటనే సదరు సిమ్ కార్డుల్ని రద్దు చేయాలని తెలిపింది డీఓటీ.
దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డీఓటీకి చెందిన ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్.. సంచార్ సాతీ కార్యక్రమం కింద విశ్లేషించింది. వీటిల్లో మొత్తం 21 లక్షల వరకు సిమ్ కార్డుల్ని యాక్టివేట్ చేసుకునేం దుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించినట్లు గుర్తించింది. చాలా సిమ్స్‌ను వీటిల్లో సైబర్ నేరాల కోసం వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఒకవేళ ఇదే నిరూపితమైతే గనుక ఆ సిమ్ కార్డు రద్దు చేయడం సహా.. దానిని వినియోగించిన ఫోన్ కూడా పనిచేయకుండా చేస్తామని.. ఏఐ అండ్ డీఐయూ డైరెక్టర్ జనరల్ ముకేశ్ మంగళ్ తెలిపారు. అంటే సిమ్‌తో పాటుగా ఫోన్ కూడా ఇకపై పనిచేయదన్నమాట. భారత్‌లో 1.92 కోట్ల మంది వరకు 9 సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకోగా.. వీరిలో చాలా మంది సర్వీస్ ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు తెలియకుండానే.. వారి పేరిట తీసుకునే సిమ్ కార్డుల్ని గుర్తించి.. వాటిని రద్దు చేయించేందుకు సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తి చేసే క్రమంలోనే పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు డిస్ కనెక్ట్ అవుతాయని భావిస్తోంది ప్రభుత్వం. ఈ మొత్తం ఆపరేషన్‌లో సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. దాదాపు 1.8 లక్షల వరకు మొబైల్ హ్యాండ్‌సెట్స్ పనిచేయకుండా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ మాట్లాడుతూ.. 90 శాతం వరకు సైబర్ నేరాలకు తప్పుడు సిమ్‌కార్డుల్నే వాడుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తమను ట్రాక్ చేసేందుకు వీల్లేకుండా వీటిని ఉపయోగిస్తున్నారని చెప్పారు.

# జాబిల్లి అవలివైపునకు చైనా రాకెట్.. భారత్ సహా పొరుగు దేశాలు ఆందోళన!



పొరుగు దేశం చైనా చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు పొరుగు దేశాలను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఆ దేశం చేపట్టిన ప్రయోగాల వల్ల తమ భూభాగంపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నాయి. ఉపగ్రహాలు, రాకెట్లు నియంత్రణ కోల్పోయి భూ వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు శిథిలాలు పొరుగు దేశాల్లో కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా, చైనా ఓ భారీ ప్రయోగం చేపట్టింది. ఏకంగా చంద్రుడి చీకటి ప్రాంతానికి రాకెట్‌ను పంపడం గమనార్హం. జాబిల్లి అవలి ప్రదేశంలోకి చైనా ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. బుధవారం ఉదయం హైనాన్స్ ప్రావిన్సుల నుంచి లాంగ్ మార్చ్ 8 రాకెట్ ద్వారా క్యూకియావ్-2 అనే 1.2 టన్నుల బరువున్న శాటిలైట్‌ను పంపారు. భవిష్యత్తులో చంద్రుడిపై ప్రయోగాలకు సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపేందుకు దీనిని డ్రాగన్ వినియోగించనుంది. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి సమాచారం పంపడం సులువు. కానీ, చీకటిగా ఉండే అవలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. కానీ, చైనా ప్రమాదకర ప్రయోగం నిర్వహించింది. తాజాగా, ప్రయోగించిన క్యూకియావ్-2 చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ.. వచ్చే మే నెలలో చేపట్టనున్న ఛాంగీ-6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి చేరవేయాల్సి ఉంటుంది. చాంగీ ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి అవతలివైపు ఉన్న మట్టి, ఇతర ఖనిజాల నమూనాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చాంగీ-7, 2028లోని చాంగీ-8కు కూడా ఈ ఉపగ్రహం సహకారం అందిస్తుంది. అంతేకాదు, జాబిల్లిపైకి తలపెట్టిన మానవసహిత యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణకు కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే నిర్వహించనుంది. ఎనిమిదేళ్ల జీవితకాలంతో క్యూకియావ్‌ను రూపొందించింది. తాజా ప్రయోగంలోనే తియాండు-1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది.
చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన ల్యాబొరేటరీకి ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలను అందిస్తాయి. 2019లో చంద్రుని అవలివైపు అడుగుపెట్టిన మొదటి, ఏకైక దేశంగా చైనా అవతరించింది. దీనికి కొనసాగింపు ఛాంగీ-6 మిషన్. అక్కడ నుంచి నమూనాలను సేకరించి భూమికి తిరిగి పంపడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ దశాబ్దం చివరినాటికి చంద్రుడిపై మానవుల్ని పంపే మిషన్లపై అమెరికా, చైనాలు పనిచేస్తున్నాయి. క్యూకియావ్-2 కూడా ఛాంగీ-6లో భాగమే. ఈ ఏడాదిలో 100 మిషన్లను చైనా ప్లాన్ చేసింది. గతేడాదితో పోల్చితే ఇది 40 శాతం అధికం. ప్రభుత్వ యాజమాన్యంలోని స్పేస్ కాంట్రాక్టర్ చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పోరేషన్ దాదాపు 70 ప్రయోగాలను నిర్వహిస్తుంది. మిగిలినవి చైనా స్పేస్ స్టార్టప్‌లు చేపడతాయి. చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో వాణిజ్య అంతరిక్ష ప్రయాణాన్ని ఒక ప్రధాన అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా గుర్తించినట్టు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ అన్నారు. అయితే, ఆ కార్యకలాపాలు పొరుగు దేశాలతో ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తాయి. అలాగే, రాకెట్ శిథిలాలు కూడా ఆ దేశాల్లో కూలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం ప్రయోగించిన లాంగ్ మార్చ్ 8 రాకెట్ శిథిలాలు తమ దేశ దక్షిణ భాగం పనయ్ దీవుల్లో కూలిపోయినట్టు గుర్తించామని ఫిలిప్పీన్స్ స్పేస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. అంతేకాదు, రాకెట్ ఎగువ దశలు నియంత్రణ కోల్పోయి వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# ప్రపంచంలోనే సంతోషకరమైన దేశంగా మళ్లీ అదే.. భారత్ స్థానం ఎక్కడంటే?



గత దశాబ్ద కాలం నుంచి ప్రపంచంలోని సంతోషకరమైన దేశాల జాబితాను రూపొందిస్తుండగా.. వరుసగా ఏడో ఏడాది నార్డిక్ దేశం ఫిన్‌లాండ్ టాప్‌లో నిలిచింది. 2018 నుంచి వరుసగా ఫిన్‌లాండ్ మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నార్డిక్ దేశంలోని 5.5 మిలియన్ల మంది ప్రజలు తమను తాము నిశ్చలంగా విచారానికి గురయ్యే వారిగా అభివర్ణించుకుంటారు. బహిరంగంగా ఆనందాన్ని ప్రదర్శించడాన్ని అనుమానంతో చూస్తారని అంగీకరించారు. ఈ జాబితాలో టాప్ 10లో ఐరోపా దేశాలే ఉన్నాయి. ప్రపంచంలోనే సంతోషకరమైన దేశాల జాబితాలో మరోసారి ఫిన్‌లాండ్ మొదటి స్థానం దక్కించుకుంది. మొత్తం 143 దేశాల జాబితాలో ఫిన్‌లాండ్ తొలిస్థానంలో నిలవడం వరుసగా ఇది ఏడోసారి కావడం చెప్పుకోదగ్గ అంశం. 2018 నుంచి ఆ దేశం అగ్రస్థానం సాధిస్తూ వస్తోంది. ఇక, ఈ జాబితాలో భారత్ 123వ స్థానంలో నిలిచింది. గతేడాది కూడా భారత్ ఇదే స్థానంలో నిలవడం గమనార్హం. ఇక, తాలిబన్ల అరాచక పాలనలో మగ్గిపోతున్న అఫ్గనిస్థాన్ అట్టడుగున ఉంది. అత్యంత సంతోషంగా ఉన్న మొదటి పదింటిలోనూ నార్డిక్ దేశాలుగా పిలిచే ఉత్తర ఐరోపాలోని ఫిన్‌లాండ్ తర్వాత డెన్మార్క్,ఐస్‌లాండ్, స్వీడన్ నిలిచాయి. గత పదేళ్లుగా ఈ జాబితాను రూపొందిస్తుండగా.. తొలిసారి అమెరికా, జర్మనీలు టాప్ 20లో చోటుదక్కించుకోలేకపోయాయి. అమెరికా 23, జర్మనీ 24వ స్థానంలో నిలిచాయి. అనూహ్యంగా కోస్టారికా, కువైట్‌లో టాప్ 20లో చేరాయి. ఆ రెండు దేశాలు వరుసగా 12, 13 స్థానాల్లో నిలవడం విశేషం. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలు సంతోషకరమైన దేశాల జాబితాలోని టాప్‌లో చేరలేదని నివేదిక పేర్కొంది. 'టాప్-10లో నిలిచిన నెదర్లాండ్, ఆస్ట్రేలియాలో మాత్రమే జనాభా 15 మిలియన్లకుపైగా ఉంది.. టాప్-20లో ఉన్న కెనడా, యూకేలో 30 మిలియన్లకుపైగా జనాభా ఉన్నారు' అని వ్యాఖ్యానించింది. అఫ్గనిస్థాన్, లెబనాన్, జోర్డాన్‌లో సంతోషం 2006-2010 మధ్య గణనీయంగా తగ్గుతుంటే.. సెర్బియా, బల్గేరియా, లాత్వియాల్లో పెరుగుదల సూచించింది. మూడు సంవత్సరాల వ్యవధిలో సగటు డేటా ఆధారంగా సున్నా నుంచి 10 వరకు హ్యాపీనెస్ స్కోర్‌ను కేటాయిస్తాయి. జీడీపీ, సామాజిక మద్దతు, వ్యక్తిగత స్వేచ్ఛ,దాతృత్వం, ఆయుర్దాయం, అవినీతి స్థాయిలను జాబితాలో పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తారు. ఫిన్లాండ్‌లోని హెల్సింకి యూనివర్సిటీకి చెందిన రిసెర్చర్ జెన్నిఫర్ డీ పోలో మాట్లాడుతూ... ప్రకృతితో సన్నిహిత సంబంధం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతౌల్యత ఫిన్లాండ్ ప్రజల జీవిత సంతృప్తికి దోహదపడ్డాయని చెప్పారు. 'అదనంగా విజయవంతమైన జీవితం అంటే ఏమిటో మరింత సాధించగల అవగాహన కలిగి ఉండొచ్చు.. ఉదాహరణకు అమెరికాతో పోలిస్తే ఆర్థిక ప్రయోజనం తరుచూ సమానంగా ఉంటుంది' ఆమె చెప్పారు. బలమైన సంక్షేమ సమాజం, ప్రభుత్వ అధికారులపై నమ్మకం, తక్కువ స్థాయి అవినీతి, ఉచిత వైద్యం, విద్య కూడా కీలకమని పేర్కొన్నారు. ఫిన్‌లాండ్ సమాజం విశ్వాసం, స్వేచ్ఛ, ఉన్నత స్థాయి స్వయంప్రతిపత్తితో నిండిపోయింది' అని డి పోలా అన్నారు. ఈ ఏడాది నివేదిక కూడా ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో యువతరం సంతోషంగా ఉన్నారని తెలిపింది. కానీ, ప్రాంతాలవారీగా వ్యత్యాసం ఉందని చెప్పింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో 30 ఏళ్లలోపు యువతలో 2006-10 నుంచి సంతోషం తగ్గిపోగా.. పెద్దవయస్కులు సంతోషంగా ఉన్నారు. దీనికి విరుద్ధంగా మధ్య, తూర్పు ఐరోపాలో అన్ని వయసులవారిలో సంతోషం పెరిగింది. మధ్య ఐరోపాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఐరోపా తప్ప ప్రతి ప్రాంతంలోనూ సంతోషంలో వ్యత్యాసం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే పరిణామమని ఆథర్స్ వ్యాఖ్యానించారు.

# కూలిపోయిన బంగారు గని..



తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారి బంగారు గని కూలిపోయి, కార్మికులు అందులో చిక్కుకున్నాడు. ఊహించని ప్రమాదంతో భయాందోళనకు గురైన కార్మికులు... కేకలు వేశాయి. రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. వీరి క్షేమ సమాచారం గురించి తెలియరాలేదు. ఆక్సిజన్ అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. కమ్యూనికేషన్ నెలకొల్పినట్టు మాత్రం తెలిపారు. బంగారు గనుల్లో తవ్వకాలు జరుపుతుండగా ఊహించని ప్రమాదం సంభవించింది.
ఒక్కసారిగా గనులు కూలిపోవడంతో లోపలి 12 మందికిపైగా కార్మికులు చిక్కుకున్నారు. ఈ దుర్ఘటన రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అముర్ ప్రాంతంలో గల జైస్కీ జిల్లాలోని పయనీర్ మైన్ ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో 13 మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు వెల్లడించారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకున్నట్టు పేర్కొంది. గని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని వివరింరింది. కమ్యూనికేషన్‌ను పునరుద్ధరించి లోపలి చిక్కుకున్నవారితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పింది. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. లోపలికి ఆక్సిజన్ సరఫరా నిలిచిపోకుండా ఏర్పాట్లు చేసినట్టు రష్యా మీడియా తెలిపింది. కాగా, రష్యాలో అతిపెద్ద బంగారు గనుల తవ్వకాలు నిర్వహించే సంస్థల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. ఇదిలా ఉండగా, గనిలో ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కానీ, రష్యాలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణం. భద్రతాపరమైన చర్యలు తీసుకోకపోవడంతోనే గనులు కూలిపోయిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘించడం వల్లే తాజా ఘటన జరిగినట్టు తెలుస్తోంది. కాగా, గతవారం ఆస్ట్రేలియాలోనూ ఓ బంగారు గని కూలిన ప్రమాదంలో ఒకరు చనిపోగా.. మరో 29 మంది గాయపడ్డారు. లోపలి చిక్కుకున్న వారిని తీసుకొచ్చేందుకు భారీ ఆపరేషన్ చేపట్టారు.

# దూరం తగ్గి దగ్గరైపోతారు..





భార్యభర్తల మధ్య అవగాహన, సాన్నిహిత్యం అనేది చాలా మంచిది. సాన్నిహిత్యం అంటే కేవలం శారీరకంగానే కాదు చాలా విషయంలో కూడా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కపుల్స్ మధ్య శారీరక సాన్నిహిత్యం మాత్రమే ఉంటుందనుకుంటే పొరబాటే. ఇతర కారణాలు కూడా వారిని ఒక్కటిగా చేస్తాయి. వారి మనసులని కలుపుతాయి. అవేంటో.. పూర్తి వివరాలు తెలుసుకోండి. విజ్ఞాన సంబంధమైనవి.. ఇటీవలి కాలంలో యూత్‌లో మేధో సాన్నిహిత్యం పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ విధంగా తెలివితేటలతో వ్యవహరించినప్పుడు అవి వేటికి సంబంధించినా ఇద్దరు ఒకరితో మరొకరు డిస్కస్ చేయడంతో వారి మధ్య ఓ అవగాహన కుదిరి దగ్గరవుతారు. నేర్చుకోవడం.. ఆడవారు, మగవారు ఇద్దరూ కూడా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇది ఇద్దరినీ దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇద్దరికీ కొత్త ప్లేసెస్‌కి వెళ్లడం, కొన్ని డేర్ స్టెప్స్ చేయడానికి కార్యకలాపాలు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఆ ప్రయత్నంలో వారు చాలా క్లోజ్ అవుతారు. ఎంజాయ్ చేయడం.. రిలేషన్ షిప్ విషయంలో వినోదం, సాహసాలు చేయడంలో కూడా దంపతులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి పనులు చేయడం వల్ల కూడా వారి మధ్య అనుబంధం పెరుగుతుంది. కాబట్టి, ఇద్దరు కలిసి హ్యాపీ టైమ్ ఎంజాయ్ చేయొచ్చు. క్రియేటివిటీ.. క్రియేటివిటీ కూడా మనసులని, మనుషులని దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. అందుకే భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఈ పనులు చేయొచ్చు. ఇద్దరు కలిసి పెయింట్స్ వేయడం, బొమ్మలు గీయడం, మ్యూజిక్ ఇలా ఏదైనా ఇష్టమైన హాబీతో ఇద్దరు ఏకమవుతారు. సో.. దగ్గరవ్వాలని భావించే కపుల్స్ వీటిన్నింటిని ఫాలో అయి మీ రిలేషన్‌ని మరింత స్ట్రాంగ్ చేయొచ్చు.

# మీ ఆయుష్షును పెంచే.. హిమాలయ ఔషధాలు

హిమాలయాలు.. భూతల స్వర్గం. వెండికొండల్లా కన్పించే హిమాలయాల్ని ఎంతసేపు చూసినా తనివి తీరదు ప్రకృతి ప్రేమికులకు. ఆ కొండల నడుమ కొలువైన మంచులింగాన్ని కళ్లారా చూడాలనో, మానస సరోవరాన్ని సందర్శించాలనో కలలు కంటుంటారు కోట్లమంది. హిమాలయాలు.. ప్రకృతి ధామమే కాదు.. ఔషధ మూలికల ఆలవాలం. శతాబ్దాలుగా, స్థానిక కమ్యూనిటీలు ఈ మూలికలపై ఆధారపడి ఉన్నాయి. ఈ మూలికలు.. అనారోగ్యాల చికిత్సకు ఉపయోగపడటమే కాదు.. మన ఆయుష్షును పెంచే శక్తి ఈ మూలికలకు ఉంది. మన ఆరోగ్యాన్ని రక్షించి, దీర్ఘాయువును ప్రసాధించే మూలికలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అశ్వగంధ.. భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి. నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. శతావరిని ఆస్పరాగస్ అనీ అంటారు. దీనిలో ఎ, సి, కె, బి6 విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రోమియం అనే ఖనిజం రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా అడ్డుకుంటుంది. రుటిన్ అనే పదార్థం పేగులకు మంచి చేస్తుంది. అండాల్లో ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి సాయంచేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తల్లి పాలివ్వడంలో ముఖ్యమైన ప్రొలాక్టిన్ ఉత్పత్తిని పెంచడానికి ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని తేనె, పాలతే కలిపి తీసుకోవచ్చు.



గుగ్గిలం.. గుగ్గుల్ అనేది ముకుల్ మిర్రర్ చెట్టు నుంచి వచ్చే.. జగురు పదార్థం. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటా యి. ఇది కొలెస్ట్రాల్ కరిగిం చడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీటితో పావు స్పూన్ గుగ్గిలం వేసుకుని తాగితే మేలు జరుగుతుంది.

శిలాజిత్.. షిలాజిత్ అనేది హిమాలయ పర్వతాలలో కనిపించే ఒక జిగట రెసిన్. దీనిలో మినరల్స్, ఫుల్విక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. శిలాజిత్ నీటిలో వేసుకుని తాగొచ్చు.

బ్రహ్మి.. బ్రహ్మి.. అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. తద్వారా దీర్ఘాయువును ప్రసాదిస్తుంది. గోరువెచ్చని నీటిలో బ్రాహ్మి ఆకుల కషాయాలను తయారు చేసి ఉదయం పూట త్రాగాలి. తులసి..

తులసి ఆకుల్ని నోట్లో వేసుకొని నమలటం వల్ల జలుబు, ఫ్లూలు దరిచేరవు. ఇవి శరీరంలో చక్కెర స్థాయిల్ని తగ్గించగలవు. తులసి ఆకులు తరచు తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. తులసి ఆకులకు శరీరంలో కొవ్వు పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంది. తరచూ ఈ ఆకుల్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే.. బరువు తగ్గుతారు.

తిప్పతీగ.. తిప్పతీగను.. గిలోయ్ అనీ అంటారు. అంటే- వృద్ధాప్యాన్ని నిరోధించే అమృతం అని అర్థమట. ఈ మొక్క కాండంలోని ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుంటాయనీ తద్వారా కీళ్లవాపుల్ని నివారిస్తాయనీ అధ్యయనాలు పేర్కొన్నాయి. గోరువెచ్చని పాలల్లో పావు లేదా అరటీస్పూను తిప్పతీగ పొడి వేసుకుని తాగితే కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని మలినాలను తొలగించి మూత్రపిండాలు పాడవకుండా చేస్తాయి.











# చుండ్రు సమస్య దూరం అవుతుంది..!



శీతాకాలం చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో జుట్టు విషయంలో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. శీతాకాలం చలిగాలుల కారణంగా.. చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. చలికాలం వేధించే.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెయిర్ ప్యాక్స్ సహాయపడతాయి.

మెంతి, మందారం ప్యాక్.. చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని తగ్గించడానికి మెంతులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మెంతులలోని బయోటిన్, విటమిన్ ఎ, బి, సిలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే, మందారంలోని యాస్ట్రిజెంట్ లక్షణాలు జిడ్డు తత్వాన్ని, దురదను తగ్గించి చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి. ఇందుకోసం మెంతి గింజల్ని రాత్రంతా నానబెట్టి మర్నాడు గుప్పెడు మందారాకులు చేర్చి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి కురుల చివర్ల వరకు రాసి ఆరాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది.

పెరుగు - కలబంద.. కప్పు కలబంద గుజ్జులో రెండు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు రాయాలి. ఇలా అరగంట ఉంచి తలస్నానం చేయండి. పెరుగులో ఉండే లాక్టిక్‌యాసిడ్, ప్రోబయాటిక్స్ కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కలబందలో హీలింగ్ ప్రాపర్టీస్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు.. చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి.

పెరుగు, నిమ్మరసం.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి.. పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.



గుడ్డులోని తెల్లసొన జుట్టుకు పోషణ అందిస్తుంది. ఇది చుండ్రు సమస్యకు చెక్ పెడుతుంది. మూడు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె, రెండు టేబుల్‌స్పూన్ల బాగా బీట్ చేసిన గుడ్డు తెల్లసొన.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లో తీసుకొని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ మృదువైన పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 45 నిమిషాల పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే క్రమంగా చుండ్రు సమస్య దూరం అవుతుంది.

# బరువు తగ్గడంతో పాటు సమస్యలు దూరం..

యాలకులు.. మంది కూరలు, మసాలాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మనం తినే ఫుడ్‌కి మంచి రుచి, వాసన వచ్చేందుకు యాలకులు వాడతాం. ముఖ్యంగా స్వీట్స్ చేసేటప్పుడు వీటిని వాడతారు. ఇవి మాత్రమే కాదు. యాలకుల టీ, గరం మసాలా తయారు చేసినప్పుడు యాలకులు వాడతారు. ఈ యాలకులని ఆహారంలో రుచి పెరగడమే కాకుండా నాణ్యత కూడా పెరుగుతుంది. దీంతో పాటు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. నిద్ర సమస్యలు.. చాలా కారణాల వల్ల కొంతమందికి నిద్రపట్టదు. నిద్రలేక పోవడం వల్ల ఊబకాయంతో పాటు, ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇలాంటి సమస్యల్ని దూరం చేసేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. అందుకోసం యాలకులు మరిగించిన నీటిని తాగితే నిద్రలేమి సమస్యలు దూరం చేసి ఆందోళనని, టెన్షన్‌ని తగ్గిస్తుంది.



గ్యాస్ సమస్యలు.. కొందరికీ జీర్ణ సమస్యలు వస్తాయి. మీరు గుండెల్లో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే యాలకులని తినొచ్చు. దీనికోసం యాలకుల నీరు త్రాగడం, యాలకులని నమిలి ఆ రసాన్ని తినండి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. బరువు తగ్గడం.. అధిక బరువు తగ్గాలనుకునేవారు మంచి రిజల్ట్స్ కోసం యాలకులని వాడొచ్చు. వీటిని నీటిలో వేసి మరిగించి తాగొచ్చు. దీని వల్ల అదనపు కొవ్వుని కరిగిస్తుంది. బరువు తగ్గేందుకు ఓ గ్లాసు నీటిలో రెండు యాలకులు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు పరగడపున తాగితే బరువు తగ్గడం ఈజీ అవుతుంది. రక్త ప్రసరణ.. కొందరు టీ చేసేటప్పుడు యాలకు వాడతారు. టీ మరిగేటప్పుడు యాలకులు వేయాలి. దీని వల్ల ఈ టీ తాగితే రక్త ప్రసరణ పెరుగుతుంది. మన శరీరంలోకి రక్తం సరిగ్గా ప్రసరణ జరిగితేనే శరీర పనితీరు సక్రమంగా జరుగుతుంది. రక్తం సరిగ్గా ప్రవహిస్తేనే రక్తనాళల్లో అడ్డంకులు లేకుండా ప్రవహిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్ర సమస్యలు.. మూత్ర వసర్జన సరిగ్గా







లేకపోతే అది ఆరోగ్యంపై ఎక్కువగా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యంపై. కొన్నిసార్లు మూత్రాన్ని ఆపుకుంటారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తాయి. కిడ్నీల్లో రాళ్ళ వంటి సమస్య ఉంటే కూడా మూత్ర విసర్జన సరిగ్గా జరగదు. ఈ సమస్య దూరమవ్వాలంటే యాలకులు తినాలి. దీని వల్ల మూత్రంలో చీము వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..!

పంపర పనస.. బత్తాయిలకు అన్నయ్యాల్లా ఉంటాయ్. ఈ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండు తింటే.. మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..! పంపర పనస.. చూడటానికి బత్తాయి, నారింజకాయల్లా ఉంటుంది. కానీ దీని సైజ్ వాటితో పోలిస్తే పెద్దగా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్లు ఎక్కువగా లభిస్తాయి, అదీ సీతాకాలంలో ఇవి విరివిగా కనిపిస్తాయి. పంపర పనసలో దానిమ్మ గింజల రంగు, తెల్లని తొనలు కూడా ఉంటాయి. దీని ముత్యాలు.. తీయగా, పుల్లగా ఉండి టేస్ట్‌గా ఉంటాయి. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్6, విటమిన్, విటమిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాల పోషకాలు మెండుగా ఉంటాయి. వ్యవస్థాపకురాలు ఎండోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషీ భట్నాగర్ పంపర పనస ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు వివరించారు.

విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. పంపర పనసలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఒక పండు పంపర పనసలో రోజవారీ మనకు అవసరమైన విటమిన్ సి ఉంటుంది. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. కణాంతరాల్లో కొల్లాజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. దంతాలలో డెంటిన్ అనే పదార్థం ఏర్పడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి మానసిక స్థితినీ మెరుగు పరుస్తుంది. హుషారు, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. విటమిన్ సి మెదడులో నాడీసమాచార వాహికల ఉత్పత్తికి తోడ్పడుతుంది.?%ఎఎజూశ్రీప్త్రఎతీశీఱఎఱంఎ ౦ఎఎజూ-శీఎం%: పెద్దవారికి థైరాయిడ్ ఉంటే.. ఈ లక్షణాలు కనిపిస్తాయ్..!

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. పంపర పనసలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. పొటాషియం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.









బరువు తగ్గుతారు.. పంపర పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. పంపర పనస బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. పంపర పనసలో.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఫైబర్ పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

లివర్ ఆరోగ్యానికి మంచిది.. పంపర పనస పండులో.. విటమిన్‌సి, నరింగెనిన్, నారింగిన్, లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు... లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి లివర్‌ని డీటాక్స్ చేయడానికి, శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పంపర పనసలో సమృద్ధిగా ఉండే.. విటమిన్ సి గాయాలు మానడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అదనంగా, ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫెక్షన్లను నివారించడానికి తోడ్పడతాయి.



# గ్రీన్ సిగ్నల్..?

టాలీవుడ్ హీరో నితిన్ చాలాకాలంగా సక్సెస్ కోసం కష్టపడుతున్నారు. 'భీష్మ' తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నారు. గడిచిన ఐదేళ్లలో ఏడు సినిమాలు చేస్తే.. వేటికవే బాక్సాఫీస్ దగ్గర డిజప్పాయింట్ చేశాయి. గతేడాది వచ్చిన 'రాబిన్ హుడ్', 'తమ్ముడు' సినిమాలపై నితిన్ తో పాటుగా ఆయన అభిమానులు కూడా బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు, కానీ రెండూ డిజాస్టర్లుగా మారాయి. దీంతో ఈసారి ఎలాంటి సినిమా చేస్తాడు? ఎవరితో చేస్తాడు? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో నితిన్ బ్యాక్ టూ బ్యాక్ రెండు చిత్రాలకు కమిట్ అయ్యారు.

వర్సటైల్ డైరెక్టర్ వీఐ ఆనంద్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇదొక సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్. సినీ ప్రేక్షకులకు ఇప్పటి వరకు చూడని సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే సినిమా ఇదని చెబుతున్నారు. అయితే ఈ సినిమాలో నితిన్ పాత్రకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది.

నితిన్ 36' సినిమా సైన్స్ ఫిక్షన్ జోనర్ లో అన్నదమ్ముల కథాంశంతో తెరకెక్కుతోందని టాక్ వినిపిస్తోంది. అంతేకాదు ఇందులో నితిన్ ద్విపాత్రాభినయం చేయనున్నారని అంటున్నారు. నితిన్ గతంలో కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'అల్లరి బుల్లోడు' అనే సినిమాలో డబుల్ రోల్ చేశారు. 2005లో వచ్చిన ఈ చిత్రం ఫ్లాప్ అయింది. రెండు దశాబ్దాల తర్వాత మరోసారి డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నారని ఓ న్యూస్ బయటకి వచ్చింది.

వీఐ ఆనంద్ సినిమా రెగ్యులర్ షూట్ స్టార్ట్ కాకముందే, నితిన్ మరో దర్శకుడికి ఓకే చెప్పారని తెలుస్తోంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో 'ఆయ్' అనే సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమైన అంజి కె. మణిపుత్ర.. డెబ్యూతోనే మంచి హిట్టు కొట్టాడు. అతడు ఇటీవల నితిన్ కు ఓ స్టోరీ నేరేట్ చేశారట. అది నచ్చడంతో హీరో సైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. ఈ ప్రాజెక్ట్ ని నితిన్ తన స్వంత బ్యానర్ శ్రేష్ఠ మూవీస్ లో చేయాలని ఆలోచిస్తున్నారట. మరి వీఐ ఆనంద్, అంజి కథల్లో ముందుగా ఏది సినిమాగా రెడీ అవుతుందో చూడాలి.



# నటించాలని ఉంది

టాలీవుడ్‌లో కొన్ని దశాబ్దాలుగా తనదైన శైలి, అభిమానుల అపారమైన ప్రేమతో నందమూరి బాలకృష్ణ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆయనలో కనిపించే ఎనర్జీ, డైలాగ్ డెలివరీ, మాస్ ఆరా ఇప్పటికీ అదే స్థాయిలో కొనసాగుతోంది. బాలయ్య సినిమా రిలీజ్ అంటే థియేటర్‌లో పండగ వాతావరణం కనిపిస్తుంది. అభిమానులతో ఆయనకు ఉన్న అనుబంధం, తెరపై చూపించే మాస్ పవర్, బయట చాలా సింపుల్‌గా కనిపించే ఆయన వ్యక్తిత్వం బాలయ్య క్రేజ్‌ను ఇంకా పెంచుతూనే ఉన్నాయి. అందుకే కొత్త తరం హీరోయిన్ల నుంచీ, ఒకప్పుడు స్టార్ హీరోయిన్ల వరకు అందరూ ఆయనతో మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకోవాలని కోరుకుంటుంటారు.

ఇటీవల అదే విషయాన్ని మరోసారి గుర్తు చేశారు సీనియర్ నటి లయ . తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బాలకృష్ణతో తన అనుభవాలను ఆమె ఎంతో ఉత్సాహంగా షేర్ చేశారు. "బాలయ్య గారు సెట్లో ఉన్నారంటే వాతావరణమే మారిపోతుంది. ఆయన చాలా డిసిప్లిన్‌తో ఉంటూనే, చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ పాజిటివ్ ఎనర్జీ పంచుతారు. ఆయనతో కలిసి పని చేయడం నా కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకం" అని లయ చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అవకాశం వస్తే మళ్లీ ఆయనతో నటించాలని తనకు కోరికగా ఉందని కూడా ఆమె తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు స్పందిస్తూ.. "బాలయ్య అంటే అలాగే ఉంటుంది మరి" అంటూ కామెంట్లు చేస్తున్నారు. బాలకృష్ణ,లయ కలయికలో వచ్చిన చిత్రం విజయేంద్ర వర్మ . 2004 డిసెంబర్ 15న విడుదలైన ఈ చిత్రానికి స్వర్ణ సుబ్బారావు దర్శకత్వం వహించగా, కొండా కృష్ణంరాజు నిర్మాతగా వ్యవహరించారు. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయితే షూటింగ్ సమయంలో బాలయ్యతో ఉన్న అనుబంధం, సెట్స్‌లో జరిగిన సరదా క్షణాలను లయ ఇప్పటికీ గుర్తు చేసుకోవడం విశేషం.

# అప్పుడు ఇప్పుడు

కొత్త చిత్రాలు వస్తున్నా.. బాక్సాఫీసు దగ్గర పోటీ పెరుగుతున్నా 'ధురంధర్' చిత్రం హవా ఇంకా కొనసాగుతూనే ఉంది. రణ్‌వీర్ సింగ్, అక్షయ్ ఖన్నా , సంజయదత్ తదితరులు నటించిన ఈ చిత్రం జోరు తగ్గకుండా రెండు నెలలుగా బాక్సాఫీసు దగ్గర సందడి చేస్తూనే ఉంది. ఓటీటీలో వచ్చిన తర్వాత వసూళ్లు కొంత మేరకు తగ్గాయి కానీ బాక్సాఫీసు దగ్గర ఆ ప్రభావం అలాగే ఉంది. రూ. 280 కోట్లు బడ్జెట్‌తో తయారైన 'ధురంధర్' చిత్రం ఇప్పటికే రూ. 1304.5 కోట్లు వసూలు చేసి టాప్ ఫోర్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది.


ఆరు గల్ఫ్ దేశాల్లో ఈ సినిమాను నిషేధించారు కానీ లేకపోతే మరో రూ. వంద కోట్లు అదనంగా వసూలు చేసి ఉండేదేమో. చిత్ర నిర్మాత జ్యోతి దేశ్‌పాండే తమ సినిమా సక్సెస్ పై ఆనందం వ్యక్తం చేస్తూ 'యాభై ఏళ్ల క్రితం వచ్చిన 'షోలే' సినిమాను జనం పదేపదే చూశారు. అందులో నటుల గురించి, డైలాగుల గురించి ఎంతో చెప్పుకున్నారు. మళ్లీ ఇంతకాలానికి 'ధురంధర్' చిత్రానికి అటువంటి ఘనత దక్కింది. రెండు నెలలుగా మా సినిమాను చూసిన వాళ్లే మళ్లీ మళ్లీ చూశారు. ఇటువంటి రికార్డు మరే చిత్రానికీ లేదని చెప్పగలను. ఈ విజయం మాది కాదు.. ప్రేక్షకులది. డబ్బుతో కొనలేని విజయం ఇది' అని అన్నారు.

మార్చి 19న విడుదలయ్యే 'ధురంధర్ 2' చిత్రం మీద జ్యోతి పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో 'ధురంధర్' చిత్రం రెండు భాగాలను ఒకేసారి షూట్ చేశాం. అయితే మొదటి భాగం విజయం సాధించి ఉండకపోతే రెండో భాగం విషయం మరచిపోయే వాళ్లం. కానీ మా సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ముందు నుంచీ ఉంది. రెండో భాగం మరింత ఆకట్టుకుంటుందని నా నమ్మకం. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేస్తున్నాం' అని చెప్పారు జ్యోతి పాండే. మార్చి 19న 'ధురంధర్ 2' తెలుగులోనూ విడుదల





# వివాదంలో...



కన్నడ స్టార్ హీరో యష్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'టాక్సిక్' మొదటి నుంచే భారీ అంచనాలతో వార్తల్లో నిలుస్తోంది. KGF సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి నెలకొంది. డార్క్, ఇంటెన్స్ టోన్‌తో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నామని మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే విడుదలకు ముందే ఈ చిత్రం వరుస వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి మలయాళ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. విజువల్స్, కథన శైలి పరంగా కొత్త అనుభూతిని అందించేలా టాక్సిక్‌ను రూపొందిస్తున్నట్లు యూనిట్ చెబుతోంది. టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఎక్కడా రాజీ పడకుండా, వరల్డ్ క్లాస్ టెక్నిషియన్లను తీసుకున్నారు. సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ప్రొడక్షన్ డిజైన్ అన్నీ కలిసి ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. 'టాక్సిక్'లో యష్ ఇప్పటివరకు చూడని డిఫరెంట్ షేడ్‌లో కనిపించనున్నారని టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది.

అయితే తాజాగా 'టాక్సిక్' సినిమా తీవ్ర వివాదంలో చిక్కుకుంది. బెంగళూరులోని పీణ్య,జలహళ్లి ప్రాంతం సమీపంలో షూటింగ్ జరుపుకున్న సమయంలో అటవీ భూమిలో వేలాది చెట్లను అక్రమంగా నరికివేశారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. మొదట ఆరోపణలుగా వినిపించిన ఈ అంశం ఇప్పుడు నిజమని కర్ణాటక అటవీ శాఖ తేల్చడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. షూటింగ్ కోసం అనుమతి తీసుకున్నప్పటికీ, అనుమతి పరిమితులను దాటి అడవిలో చెట్లు నరికివేయడం నేరమని అటవీ శాఖ స్పష్టం చేసింది. ఈ విషయంపై అటవీ శాఖ మంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.

చాలా రోజుల తర్వాత తాజాగా టాక్సిక్ యూనిట్‌పై అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. సినిమా మేకర్స్‌తో పాటు, భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. చట్టపరమైన అనుమతులు లేకుండా అటవీ భూమిలో చెట్లను నరికివేయడం శిక్షార్హమైన నేరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారం టాక్సిక్ విడుదలపై ప్రభావం చూపుతుందా? అనే చర్చలు కూడా మొదలయ్యాయి.



# పాన్ ఇండియా ప్రాజెక్ట్

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉంది. వరుస ఫెయిల్యూర్స్ తర్వాత సరైన కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూసిన కిరణ్... క, K- ర్యాంప్ చిత్రాలతో తన రేంజ్‌ను పూర్తిగా మార్చేసుకున్నాడు. ముఖ్యంగా 'క' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకోగా 'K-ర్యాంప్' అతడి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి మార్కెట్‌ను మరింత పెంచింది. ఈ విజయాలతో కిరణ్ అబ్బవరం ఇప్పుడు తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయడానికి సిద్ధమయ్యాడు. 'K-ర్యాంప్' మూవీ ప్రమోషన్స్ సమయంలోనే పాన్ ఇండియా సినిమా చేయబోతున్నట్టు ప్రకటించిన కిరణ్ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను అధికారికంగా సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌కు చెందిన ప్రేరణా అరోరా, జీ స్టుడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్ కలిసి ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కిరణ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా, మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుందని సమాచారం.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ గాథల ఆధారంగా రూపొందుతున్న ఈ కథలో భక్తి, భావోద్వేగాలు, డ్రామాతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు కీలకంగా ఉండనున్నాయి. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారని సమాచారం. వరల్డ్ క్లాస్ విజువల్స్, గ్రాండ్ వరల్డ్ బిల్డింగ్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో సినిమాను రూపొందించేందుకు ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇప్పటికే శరవేగంగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి బాలీవుడ్‌కు చెందిన ఓ టాప్ డైరెక్టర్ దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది.

మరోవైపు హీరోయిన్ సెలక్షన్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కిరణ్ అబ్బవరం చేస్తున్న తొలి పాన్ ఇండియా సినిమాలో బాలీవుడ్ బ్యూటీని తీసుకోవాలని మేకర్స్ ఆసక్తిగా ఉన్నారట. ఆమె డేట్స్ కుదరకపోతే టాలీవుడ్‌కు చెందిన స్టార్ హీరోయిన్‌ను ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నటీనటులు, టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఎలాంటి రాజీ పడకుండా, బెస్ట్ ఆఫ్ ది బెస్ట్‌ను తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

సెప్టెంబర్ నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోందట. సినిమా టైటిల్, దర్శకుడు, తారాగణం, టెక్నికల్ టీమ్ వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ ప్రారంభించి 'రాజావారు రాణిగారు' చిత్రంతో హీరోగా మారాడు. ఆ తర్వాత SR కళ్యాణమండపం, వినరో భాగ్యము విష్ణుకథ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించాడు. అయితే 'క' సినిమా అతడి కెరీర్‌ను పూర్తిగా మలుపుతిప్పింది. ప్రస్తుతం చెన్నై లవ్ స్టోరీ, అలాగే 'క 2' సినిమాలతో బిజీగా ఉన్న కిరణ్.. ఇప్పుడు పాన్ ఇండియా ప్రాజెక్టును లైన్లో పెట్టడం ఆసక్తికరంగా మారింది.





# నవ్వులే నవ్వులు

తరుణ్ భాస్కర్, రైటర్-డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రాబోతున్నారు. 'గాయపడ్డ సింహం' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మించారు. దర్శకుడు పవన్ సాదినేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ వేసవిలో సినిమా విడుదల అవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. హీరో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ,'కొంతమందికి అమెరికా వెళ్లాలని లక్ష్యం ఉంటుంది. కానీ వీసాలు చాలాసార్లు రిజెక్ట్ అవుతుంటాయి. దానికి చాలా నవ్వుకునే కారణాలు ఉంటాయి. నిజంగా అదొక ప్రపంచం.

ఇలాంటి కథతో కశ్యప్ వచ్చినప్పుడు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఆ యూనిక్ ట్రీట్మెంట్‌కి ఫిదా అయిపోయాను. ఆడియన్స్ కూడా ఫిదా అవుతారని నమ్మకం ఉంది. స్క్రీన్‌లో చూసినప్పుడు నవ్వుతూనే ఉంటారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. థియేటర్లలో లాఫ్ రైడ్ ఉంటుంది' అని అన్నారు. 'సినిమాని ఒక ఆడియన్‌గా విన్నాను. చాలా ఫన్నీగా ఉంటుంది. డైరెక్టర్ చాలా చక్కగా తీశారు' అని హీరోయిన్ ఫరియా అబ్దుల్లా చెప్పారు. డైరెక్టర్ కశ్యప్ మాట్లాడుతూ,'ఓ యూనిక్ కథతో మీ ముందుకు రాబోతున్నాం' అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ,' ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.



# మరో సినిమా

'శంబాల' చిత్రంతో హిట్ అందుకున్నారు ఆది సాయి కుమార్ తాజాగా ఆయన హీరోగా, వేదిక హీరోయిన్‌గా నటించిన హారర్ థ్రిల్లర్ 'జంగిల్' . త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫైడే పిక్చర్స్ బ్యానర్ మీద రాఘవ రెడ్డి పబ్బతి తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. థియేట్రికల్, శాటిలైట్, డిజిటల్ రైట్స్‌తో పాటు అన్ని హక్కులను ఫ్రైడే పిక్చర్స్ పొందటం విశేషం. ప్రస్తుతం 'జంగిల్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఫైనల్ వీఎఫ్ఎక్స్ వర్క్స్ శరవేగంగా కొనసాగుతున్నాయి. సరికొత్త కథనం, ఒళ్లు గగుర్పొడిచే నేపథ్యం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందింది. ఆది సాయికుమార్ పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వేదిక పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. హారర్‌తో పాటు సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రేక్షకులను చివరి వరకు కట్టిపడేస్తుంది. త్వరలో ఫస్ట్ లుక్, ట్రైలర్ ను విడుదల చేస్తాం' అని మేకర్స్ తెలిపారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.